# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 170 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 11 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## టాలీవుడ్ నటి ప్రగతికి అభినందనలు తెలిపిన జనసేన వీరమహిళ విభాగం



### అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటిన ప్రగతి

### గోల్డ్ మెడల్ సహా 4 పతకాలు కైవసం

### ప్రగతిపై అభినందనల వర్షం

టాలీవుడ్ నటి ప్రగతి ఇటీవల టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సహా 4 మెడల్స్ గెలుచుకుని సత్తా చాటారు. ఈ నేపథ్యంలో, ప్రగతిపై అన్ని వైపుల నుంచి అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా, ప్రగతి విజయగాథపై జనసేన పార్టీ వీరమహిళ విభాగం కూడా స్పందించింది. మిగతా..2లో

## 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి



### చంద్రబాబు, లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

### రాష్ట్రంలో 26 లక్షల ఉద్యోగావకాశాల కల్పన

### పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేశ్ ది కీలకపాత్ర అని కాలవ వెల్లడి

అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 26 లక్షల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు మిగతా..2లో

## రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



- ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు
- చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమేనని విమర్శ
- కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బొత్స

అమనెరావతి రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు

# అప్పులు రీ షెడ్యూల్ చేస్తే..

# రూ. వేల కోట్లు ఆదా

### ధాన్యం కొనుగోళ్లపై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.

### 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు.



అమరావతి, డిసెంబర్ 10: అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో వివిధ విభాగాల అధిపతుల(హెచ్‌వోడీ)తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందరరేగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులు, పలు విభాగాల అధిపతుల పాల్గొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని ఈ సందరరేగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను మిగతా..2లో

## పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు

# ఉద్యోగులంతా కలిసి రావాలి

- పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతీ
- సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు చూసి పదోన్నతులు ఇస్తామన్న పవన్



అమరావతి : పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఉద్యోగులంతా కలిసి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా విభాగాల అధికారులతో ఆయన మాట మంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై ఉద్యోగులు ఈ సందరరేగా డిప్యూటీ సీఎం పవన్? కల్యాణ్?కు కృతజ్ఞతలను తెలిపారు. డీడీవో వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. మిగతా..2లో

## పూర్తి వివరాలతో హాజరవ్వండి' ఇండిగో కు డీజీసీఏ ఆదేశాలు



### గురువారం మధ్యాహ్నం డీజీసీఏ కార్యాలయానికి వెళ్లనున్న ఇండిగో సీఈఓ పీటర్

ఢిల్లీ : దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగోకు ఎదురైన భారీ సంక్షోభం నేపథ్యంలో, విమాన భద్రత నియంత్రణ సంస్థ డీజీసీఏ కఠినంగా స్పందించింది. కొన్ని రోజులుగా పెద్ద సంఖ్యలో విమానాలు రద్దు కావడం, ఆలస్యమవడం, తిరిగి షెడ్యూల్ చేయడం వంటి సమస్యలు తలెత్తుతుండడంతో మిగతా..2లో

## మోదీ, రాహుల్ గాంధీ

# మధ్య 88 నిమిషాల భేటీ

- సీఐసీ, ఇతర కమిషనర్ల నియామకాలపై ప్రధానంగా చర్చ
- ప్రభుత్వ ప్రతిపాదనలన్నింటికీ అభ్యంతరం తెలిపిన రాహుల్
- సమావేశాల్లో పాల్గొన్న అమిత్ షా



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య ఈరోజు జరిగిన సమావేశం పార్లమెంట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందరరేగా జరిగిన ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల పాటు కొనసాగడం ఊహాగానాలకు తావిచ్చింది. వాస్తవానికి, ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) నియామకంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది ఇంత సుదీర్ఘంగా సాగుతుందని ఎవరూ ఊహించలేదు.

## లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ

# మధ్య తీవ్ర వాగ్వాదం

- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ
- గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా



ఢిల్లీ : లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు"

## ఆ హామీని పూర్తిగా

# విస్మరించారు

### సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్



- సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు
- 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించారని ఆరోపణ
- యువత ఆకాంక్షలకు ఓయూ గడ్డపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్

## తెలంగాణ స్టార్టప్‌ల కోసం

# రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు

- హైదరాబాద్ టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం
- రాష్ట్రంలో 100 యూనికార్న్ కంపెనీలు రావాలన్నదే లక్ష్యమన్న సీఎం రేవంత్
- స్టార్టప్‌లకు అండగా తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్త ప్రణాళిక
- ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సీఎం సూచన



హైదరాబాద్ : తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, మిగతా..2లో

## రాష్ట్రంలో హత్యలు మళ్లీ

# మొదలయ్యాయి



- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హత్యలు ప్రారంభమయ్యాయన్న జగదీశ్ రెడ్డి
- సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి పరామర్శ
- మల్లయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ

మొదటి పేజి తరువాయి

## అప్పులు రీ షెడ్యూల్ చేస్తే..

## రూ. వేల కోట్లు ఆదా: సీఎం చంద్రబాబు

రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే ఈ నిర?యం తీసుకున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా ఇలా జగరడంలేదని అన్నారు. విజయనగరంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ నిర?యానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని బొత్స తెలిపారు. త్వరలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేత ృత్వంలో గవర్నర్‌ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. "చంద్రబాబు నైజం ఎప్పుడూ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటుంది. ఇది కొత్తేమీ కాదు, ఆయన తీరు మొదటి నుంచీ ఇంతే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల కోసం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటికి కనీస నిధులు కూడా ఇవ్వడం లేదని బొత్స ఆరోపించారు. దీనివల్ల మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నుంచి అనుమతులు రాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంపై ఉన్న రూ. 2.60 లక్షల కోట్ల అప్పుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గుర్ల మండలంలో ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ విషయంలో రైతుల అభిప్రాయానికే తమ ప్రాధాన్యత అని బొత్స స్పష్టం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యతిరేకిస్తే, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## తెలంగాణ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు

రాష్ట్రంలో స్టార్టప్‌ల వ ృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు. ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత ద ృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి.

## టాలీవుడ్ నటి ప్రగతికి అభినందనలు

## తెలిపిన జనసేన వీరమహిళ విభాగం

కళల నుంచి అంతర్జాతీయ క్రీడల వరకు బహుముఖ రంగాల్లో రాణిస్తున్న ప్రగతి వంటి మహిళలు ఎందరికో ఆదర్శమని, స్ఫూర్తిదాయకమని జనసేన పార్టీ వీరమహిళ విభాగం కొనియాడింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. "ప్రగతి లాంటి మహిళలు శక్తి, పట్టుదల, స్ఫూర్తికి సజీవ నిదర్శనాలు. వారు అడ్డంకులను అధిగమిస్తూ, గొప్ప విజయాలు సాధిస్తూ ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ఆ ప్రకటనలో పేర్కొంది. వారి అంకితభావం, ధైర్యం అసంఖ్యాకమైన ఇతరులను తమ కలలను సాకారం చేసుకునేలా ప్రోత్సహిస్తాయని తెలిపింది. అభిరుచి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ప్రగతి నిరూపిస్తున్నారని ప్రశంసించింది. ప్రగతి వంటి మహిళలను గౌరవించడం కేవలం వ్యక్తిగత విజయాలను గుర్తించడం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి అంశంలో మహిళలు ప్రదర్శించే శక్తి, సామర్థ్యం, నాయకత్వ పటిమను గుర్తించడమేనని వీరమహిళ విభాగం స్పష్టం చేసింది.

## ఆ హామీని పూర్తిగా విస్మరించారు:

## సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ విషయంలో యువతను మోసం చేసిందని ఆమె ఆరోపించారు. "జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ హామీని పూర్తిగా విస్మరించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాట ఏమైంది?" అని కవిత నిలదీశారు. ఇప్పటివరకు ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో, ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న 'రైజింగ్ తెలంగాణ' కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. "పోరాటాల పురిటిగడ్డ అయిన ఓయూలో అడుగుపెడుతున్న మీరు, మీ వంచనతో ఆందోళనలో ఉన్న నిరుద్యోగ బిడ్డలకు ఏం సమాధానం చెబుతారు?" అని ఆమె ప్రశ్నించారు. "ఉత్తుత్తి మాటలు, జాబ్‌లెస్ క్యాలెండర్లకు కాలం చెల్లింది. రైజింగ్ పేరుతో అబద్ధాలు చెప్పడం కాదు, యువత ఆకాంక్షలపై ఓయూ గడ్డ మీదనే స్పష్టత ఇవ్వాలి" అని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు యువత పక్షాన పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మళ్లీ హత్యల సంస్క ృతి మొదలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన మండిపడ్డారు. సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు నెలల క్రితం కూడా కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో ఓ హత్య జరిగిందని, పోలీసుల నిర్లక్ష్యంపై తాను అప్పుడే హెచ్చరించానని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. అయినా వారి వైఖరిలో మార్పు రాకపోవడం వల్లే ఇప్పుడు మరో హత్య జరిగిందని విమర్శించారు. గతంలో ఈ గడ్డపై కాంగ్రెస్ నేతలు హత్యలు చేసేవారని, తాము పదేళ్ల పాలనలో ఆ సంస్క ృతిని రూపుమాపితే, కాంగ్రెస్ మళ్లీ దానిని తిరిగి తీసుకొచ్చిందని ఆరోపించారు. హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు కేటీఆర్ రావాలనుకున్నారని, అయితే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతో ఆయన పర్యటనను వాయిదా వేసుకోవాలని తామే కోరినట్లు తెలిపారు.

## లోక్‌సభలో అమిత్ షా,

## రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం

అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందరరేగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సందరరేగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.

## మోదీ, రాహుల్ గాంధీ

## మధ్య 88 నిమిషాల భేటీ

నిబంధనల ప్రకారం, సమాచార కమిషన్, ఎన్నికల కమిషన్, విజిలెన్స్ విభాగాల్లో కీలక నియామకాలపై ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్ర మంత్రి కలిసి నిర?యం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని కార్యాలయానికి రాహుల్ చేరుకోగా... 1.07 గంటలకు భేటీ ప్రారంభమైంది. అయితే, సమయం గడిచేకొద్దీ సమావేశం అజెండాపై ఎంపీల్లో చర్చ మొదలైంది. అనంతరం, ఈ భేటీలో కేవలం సీఐసీ నియామకం గురించే కాకుండా, మరో 8 మంది సమాచార కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. అయితే, ఈ నియామకాలన్నింటికీ రాహుల్ గాంధీ తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారని,

# పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉద్యోగులంతా కలిసి రావాలి

మొదటి పేజి తరువాయి

చాలా కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని ఉద్యోగులందరూ కోరారు.

### పంచాయతీరాజ్? ఉద్యోగులతో పవన్ మాటా మంతీ

పవన్ ద ృష్టికి డిపార్ట్?మెంట్? పరీక్షలు: అంతేకాకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగం నుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్ శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని డిప్యూటీ సీఎం పవన్ ద ృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్‌కుమార్, క ృష?తేజ, రేవు ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్? ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఓపికగా విన్న డిప్యూటీ సీఎం పవన్? పంచాయతీరాజ్ శాఖలో గతంలో పదోన్నతులు ఉండేవి కావని గుర్తు చేశారు. చేరిన పోస్టుల్లోనే చాలా మంది ఉద్యోగ విరమణ చేసేవారని



ఆయన పేర్కొన్నారు. అయితే పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో మాత్రం పండుగ వాతావరణం ఉండేదని వివరించారు. పల్లెలే దేశానికి వెన్నెముక: సంస్కరణల ఫలాలు గ్రామాల్లో ప్రజలకు సేవ చేయటంలో చూపించాలని పవన్ ఉద్యోగులందరికీ హితవు పలికారు. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలని తెలిపారు. రాష్ట్ర ఆదాయ పెంపుపై అధికారులు ద ృష్టి పెట్టాలని కోరారు. పల్లెలే దేశానికి వెన్నెముక అన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పల్లెలను బాగు చేసేందుకే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నానని గుర్తు చేసుకున్నారు.

గెలిచిన తర్వాత సర్పంచ్‌లే మాట వినట్లేదు, ఇక సర్పంచ్‌లే అలా ఉంటే ఇక మంత్రులు, ఎమ్మెల్సీలు ఎలా వింటారని పవన్ ఉద్యోగులతో సరదాగా చమత్కరించారు. పని చేయకపోతే ఒక సమస్య, చేస్తే మరో సమస్య అని పవన్ కల్యాణ్ అన్నారు. అదే విధంగా శశిభూషణ్‌కుమార్, క ృష?తేజ, వెంకటక ృష? క ృషి ప్రశంసనీయమని పవన్ కొనియాడారు. పనితీరు ఆధారంగానే పదోన్నతులు: పలుసార్లు సమీక్షించి ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నామని పవన్ ఉద్యోగులకు వివరించారు. నా తండ్రి ప్రభుత్వోద్యోగేననీ, అందుకే వారిపై సానుకూల భావన ఉందని ఆయన తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించిందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి రేటు పెట్టారని పవన్ కల్యాణ్ విమర్శించారు. పోస్టులు, బదిలీలకు రేట్లు పెట్టే పద్ధతిని పూర్తిగా ఆపాలని ఉన్నతాధికారులకు చెప్పానని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. అదే విధంగా గుత్తేదారులకు సకాలంలో డబ్బు చెల్లించాలని చెప్పానన్న పవన్, పంచాయతీరాజ్, అనుబంధ శాఖల్లో 2 లక్షల మంది ఉన్నారని తెలిపారు. సీనియారిటీ, సిన్సియారిటీ చూసి పదోన్నతులు ఇవ్వమన్నానని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు.

# పూర్తి వివరాలతో హాజరవ్వండి'- ఇండిగో కు డీజీసీఏ ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

డీజీసీఏ, ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను గురువారం తన కార్యాలయానికి రావాలని ఆదేశించింది. డీజీసీఏ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఎల్బర్స్ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డీజీసీఏ కార్యాలయానికి రానున్నారు. ఆయనతో పాటు విమాన సంస్థలోని సంబంధిత విభాగాల సీనియర్ అధికారులు కూడా తప్పనిసరిగా హాజరుకావాలని ఆద్దేశాలు జారీ చేసింది డీజీసీఏం. పలు అంశాలపై సంస్థ నుంచి పూర్తి నివేదికను కోరింది. అందులో ముఖ్యంగా రద్దు చేసిన విమానాల పూర్తి జాబితా, ప్రయాణికులకు ఇచ్చిన రీఫండ్ వివరాలు, పైలట్లు కేబిన్ క్రూ నియామక ప్రణాళిక, సిబ్బంది సంఖ్య, సేవల పునరుద్ధరణ కోసం చేపట్టిన చర్యలు, ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్ నిబంధనల అమలు స్థితి వంటి విషయాలపై పూర్తి వివరాలు ఉండాలని తెలిపింది.

### దర్యాప్తు కమిటీ ఏర్పాటు

కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఇండిగో కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. వేల సంఖ్యలో విమానాలు రద్దు అవుతున్నాయి. వందల ఫ్లైట్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో గంటల తరబడి నిలబడి ఇబ్బందులు పడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో డీజీసీఏ అంతర్గతంగా దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తు కమిటీని కూడా ఏర్పాటు చేసింది. డీజీసీఏ చీఫ్ ఫైజ్ అహ్మద్ కిద్వాయి డిసెంబర్ 5న ప్రకటించిన దర్యాప్తు కమిటీ మొత్తం నలుగురు సభ్యులతో ఉంది. ఆ కమిటీ ప్రధానంగా ఇండిగో ఆపరేషనల్ విషయంలో ఎక్కడ లోపాలు జరిగాయో గుర్తించనుంది. జాయింట్ డీజీ సంజయ్ బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కపిల్ మంగ్లిక్, ఎఫ్ఓఐ లోకేష్ రాంపాల్ సభ్యులుగా ఉన్నారు. మ్యాన్‌పవర్ ప్లానింగ్‌లో లోపాలు, పైలట్లు రోస్టరింగ్‌లో గందరగోళం, కొత్త నిబంధనలకు సిద్ధత సహా పలు అంశాలను క్షుప్తంగా పరిశీలించనున్నారు. డీజీసీఏ ప్రకారం, ఇండిగో కొత్తగా అమలు చేయాల్సిన పైలట్ల డ్యూటీ పీరియడ్, విశ్రాంతి నిబంధనల విషయంలో సరైన ప్రణాళిక రూపొందించలేదని తేలింది. అదే కారణంగా ఒకేసారి భారీగా పైలట్లు విధులకు అందుబాటులో లేకపోవడం, కొన్ని బేస్‌లలో సిబ్బంది కొరత ఏర్పడటం వంటి సమస్యలు పెరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితిని ద ృష్టిలో ఉంచుకొని, ఈసారి ఇండిగో నుంచి అసలు కారణాలను దాచిపెట్టకుండా పూర్తి సమాచారం ఇవ్వాల్సిందేనని డీజీసీఏ స్పష్టం చేసింది.ప్రయాణికులు ఎదుర్కొన్న అసౌకర్యం విషయంలో సంస్థ బాధ్యత వహించాలనే అంచనాలు కూడా పెరిగాయి.




తదుపరి చర్యలపై డీజీసీఏ గురువారం జరిగే సమావేశం తర్వాత నిర?యం తీసుకోనుంది. ఇండిగో ప్రస్తుతం దేశీయ మార్కెట్లో దాదాపు 60% వాటాను కలిగి ఉండటంతో, సంస్థ కార్యకలాపాల్లో ఏ చిన్న అంతరాయం వచ్చినా దేశవ్యాప్తంగా ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో గురువారం జరిగే ఈ సమావేశం కీలకం కానుంది.

# 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

మొదటి పేజి తరువాయి



కాలవ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత క ృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందరరేగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో దేశ, విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాస్త్రంలో నిషా?తులు కాగా, ఆయన అనుభవం రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరిగాయి. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 26 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది" అని వివరించారు.

### పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ కృషి అమోఘం

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కాలవ కొనియాడారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగా లోకేశ్ విద్యాశాఖలో సంస్కరణలు తెస్తూనే, పారిశ్రామికవేత్తలను కలిసేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ, వారిలో భరోసా కల్పిస్తున్నారు. ఆయన క ృషితోనే విశాఖ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు. జగన్ అసమర్థ పాలనలో 24 శాతానికి చేరిన నిరుద్యోగిత రేటు, నేడు పారిశ్రామికాభివ ృద్ధి కారణంగా 8.2 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

### రెన్యూవబుల్ హబ్‌గా రాయలసీమ

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఆ ప్రాంతం రిన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా వెలిగిపోతోందని కాలవ శ్రీనివాసులు అన్నారు. "గతంలో చంద్రబాబు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొస్తే, దాని అనుబంధ సంస్థలను జగన్ ప్రభుత్వం తరిమికొట్టింది. కానీ నేడు రెన్యూ, చింతా వంటి సంస్థలతో రాయలసీమ పారిశ్రామికంగా పురోగమిస్తోంది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామికవాడల అభివ ృద్ధికి కేంద్రం సహకారంతో రూ.4,900 కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేక దాదాపు 4 వేల మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. "జగన్ అరాచక పాలనను ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబు నాయకత్వం, పవ్ కల్యాణ్ నిబద్ధత, ప్రధాని మోదీ ఆశీస్సులతో రాష్ట్రం అభివ ృద్ధి పథంలో దూసుకెళుతోంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను ఆపలేరు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నయవంచక పాలనపై జనాగ్రహం

అధికారానికి దూరమై అలమటిస్తున్న కాంగ్రెస్ ఎలాగోలా గెలిచేందుకు అడ్డగోలుగా హామీలిచ్చింది. అరచేతిలో స్వర్గం చూపెట్టి అమాంతంగా ముంచింది. ఒకటా రెండా, 420 హామీలు ఇచ్చింది. అన్నివర్గాలకు అన్నీ అని ఆశలు పెట్టింది. అందులో ఆరు గ్యారెంటీలు అని ఊరించింది. అయినా జనం నమ్మరేమోనని ప్రామిసరీ నోట్లు రాసిచ్చింది. అవీ సరిపోవేమోనని దేవుళ్లపై ఒట్లు పెట్టింది. వాలులో కొట్టుకుపోతున్నవాడు ఏ గడ్డిపరక దొరికినా పట్టుకున్నట్టు కనిపించిన ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఇస్తానని మాటిచ్చింది. నడమంత్రపు నాయకత్వాన్ని ముందుపెట్టుకొని నయవంచనకు తెగించింది. వేలం పాట తరహాలో కేసీఆర్ సర్కారు ఇచ్చిందానికన్నా ఎక్కువే ఇస్తానని బులిపించింది. ఓటరు ఏమరుపాటున నమ్మి గెలిపిస్తే ఒట్టు తీసి గట్టున పెట్టింది కాంగ్రెస్. ఈ రెండేండ్ల పాలనలో చేసిందేమైనా ఉందంటే మాట తప్పడం, మడమ తిప్పడం మాత్రమే. చేతగాని, చేవలేని పాలనలో అభివ ృద్ధి అడుగంటింది. సంక్షేమం సడుగులిరిగింది. యువత మొదలు రైతుల దాకా అందరికీ కాంగ్రెస్ మార్కు చెయ్యివ్వడం అంటే ఏమిటో మరోసారి తెలిసివచ్చింది. ఈ పరిస్థితుల్లో సహజంగానే కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు జంకుతున్నారు. దారితప్పి వెళ్తే ప్రజలు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. బూటకపు హామీలపై నిలదీస్తున్నారు. ఎందుకంటే, పింఛన్లు పెంచలేదు. రైతుభరోసా రాల్చలేదు. ఉద్యోగాలు విదిల్చలేదు. ఉన్న కల్యాణలక్ష్మి ఊడిపోయింది. పాలన పడకేసిం ది. రాష్ట్రం దివాళా అంచుకు చేరుకున్నది. ఫలితంగా ప్రజలు రెండేండ్ల పాలనపై మండిపడుతున్నారు. బీసీ రిజర్వేషన్ల



బాగోతంపై పిడికిళ్లు బిగిస్తున్నారు. గ్రామాలు మర్లవడుతున్నాయి. చీరల పంపిణీపై మాట మీద మాట తప్పినందుకు చీదరిస్తున్నారు. ఇండ్ల బిల్లులపై పండ్లు కొరుకుతున్నారు. రుణమాఫీలో దారుణ మోసాన్ని కడిగేస్తున్నారు. ఆడబిడ్డలకు ఇస్తానన్న బంగారం ఎక్కడని గల్లా పడుతున్నారు, తరిమికొడుతున్నారు. ఇది ఇప్పుడు రాష్ట్రంలో ఊరూరి ద ృశ్యమైపోయింది. సమాధానాలు చెప్పలేక కాంగ్రెస్ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎందుకొచ్చిన పల్లెపోరని తలపట్టుకుంటున్నారు. ఒకరిద్దరు నేతలైతే ప్రజల్లో తిరగడం కష్టమైపోయిందని బహిరంగంగానే వాపోతున్నారు. మరికొందరు అసభ్యమైన భాషలో ప్రజల మీద అరుస్తున్నారు. అందలమెక్కిన అగ్రనేతలు ఊరేగుతుంటే కిందిస్థాయి నేతలు ప్రజలకు సమాధానం చెప్పుకోలేక బకరాలైతున్నారు. ప్రజలు నిలదీయడంతోనే సరిపెట్టుకుంటే ఏమీ జరగదు. తరిమికొడితే ఒరిగేదేమీ లేదు. మార్పు మార్పు అంటూ ఊదరగొట్టి అధికారంలోకి వచ్చినవారికి అసలైన మార్పు అంటే ఏమిటో చూపించాలి. మోసం చేయడం కాంగ్రెసిజం.. మాటతప్పడం ఆ పార్టీ నైజం. తిట్లతో, ఒట్లతో గద్దెనెక్కి తెలంగాణలో చేసి చూపించింది అదే. ప్రజాపాలన పేరు.. ప్రజావంచన తీరు. సొంతలాభం తప్ప ప్రజాహితం పట్టని వ ృద్ధ పార్టీకి మాటలు చాలవు, ఓటుతోనే తరిమికొట్టాలి. కల్లబొల్లి మాటల కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి. ఎగవేతల కాంగ్రెస్‌ను ఏడునిలువుల లోతులో పాతరేయాలి. బూటకపు మాటలతో ఓటుకు కాటువేసిన నేతలకు ఆ ఓటుతోనే గుర్తుండిపోయేలా గుణపాఠం నేర్పించాలి. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన మోసానికి గ్రామీణ ఎన్నికల్లో అసలుతో సహా వసూలు చేయాలి.

# ఓయూ డీపీఆర్ గోప్యమా?

'సమస్యల వైరస్'తో బాధపడుతున్న 108 ఏండ్ల ఉస్మానియా యూనివర్సిటీ సమగ్రాభివ ృద్ధికి 'నిధుల వ్యాక్సిన్' వేసి ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల సరసన నిలుపుతామంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర?యాన్ని ఓయూ విద్యార్థులుగా స్వాగతిస్తున్నాం. అయితే, వర్సిటీ పునర్ వైభవ అభివ ృద్ధి పనులకు సంబంధించిన డీపీఆర్ రూపకల్పనలో గోప్యత పాటిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తున్నది. తనను తాను నల్లమల పులిగా అభివరి?ంచుకొనే రేవంత్ గత ఆగస్టు 25న పోలీసు ఇనుప కంచెల నడుమ తొలిసారి ఓయూకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందరరేగా 'విద్యారంగంలో మార్పులు-ప్రభుత్వ ప్రణాళిక' అనే అంశంపై సమగ్రంగా మాట్లాడాల్సిన ఆయన, అందుకు భిన్నంగా రాజకీయ ప్రసంగం చేసి తన సహజ స్వభావాన్ని చాటుకున్నారు. ప్రణాళికలు, నిధుల ప్రకటన, అభివ ృద్ధి నమూనా అంశాలపై ఏ మాత్రం స్పష్టత ఇవ్వకుండా 'కొండంత రాగం తీసి కూసింత పాట పాడిన' చందంగా ఇంజినీర్ల కమిటీ ఏర్పాటుకు ఆదేశించి, ఆడిటోరియం నుంచి సెలవు తీసుకున్నారు. ఇక, విద్యార్థుల అభిప్రాయాలకు కనీసం చోటు కల్పించని ఉన్నతస్థాయి కమిటీ (కేకే కమిటీ) రూపొందించిన ప్రణాళికల కాగితాలను చేబూని రేవంత్ 2వ పర్యాయం 'తెలంగాణ రైజింగ్ ఉత్సవాల' పేరుతో వర్సిటీలో కాలుమోపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం 'హస్త'గతం చేసుకోవడంలో విద్యార్థులు, నిరుద్యోగుల మద్దతే అత్యంత కీలకమైనది. అయితే, వర్సిటీల అభివ ృద్ధికి గత 2024-25 వార్షిక బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించి రేవంత్



సర్కార్ మొదట్లోనే మొండి'చేయి' చూపింది. ఓయూలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఐక్యంగా శాంతియుత పద్ధతుల్లో పలుమార్లు నిరసనలు తెలిపాయి. ఈ సందరరేలోనే గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్సిటీ అధికారులు నిషేధాజ్ఞలతో కూడిన ఓ సర్క్యులర్‌ను విడుదల చేశారు. వర్సిటీ ప్రాంగణాల్లో నిరసనలు, నినాదాలు, ఆందోళనలు నిషేధం.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయనే హెచ్చరికను ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఇది ఆర్టికల్ 19 ప్రకారం రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ హక్కును కాలరాయడమే కదా? 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ' తమ 7వ గ్యారెంటీగా ప్రకటించుకున్న రేవంత్‌రెడ్డి.. వర్సిటీలో నిషేధాజ్ఞలపై ఇప్పుడు స్పందించాలి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం ప్రతి డిపార్ట్‌మెంట్‌లో నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఒక ప్రొఫెసర్ పోస్టు ఉండాలి. కానీ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళా (చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం) వర్సిటీతో కలుపుకొని మొత్తం 12 వర్సిటీల్లో 70 శాతం బోధనా సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి.

## ఏడు గంగమ్మలను దర్శించుకున్న

# మాజీ ఎమ్మెల్యే బీఫ్ మధుసూదన్ రెడ్డి



శ్రీకాళహస్తి **కదిలించే వార్త డిసెంబర్ 10 :** శ్రీకాళహస్తి పట్టణంలో ఏడు గంగమ్మ జాతర సందరరేగా ఏడు గంగమ్మలను బుధవారం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు అనంతరం ఏడు గంగమ్మ వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆ యొక్క గంగమ్మల కమిటీ సభ్యులు స్వాగతం పలికి శేష వస్త్రం సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజూరు బాలసుబ్రమణ్యం, కొండు గారి విజయ్ కుమార్, షేక్ సిరాజ్ బాషా, ప్రముఖ వ్యాపారవేత్త చిట్టి, పగడాల రాజు, కొండూరు నంద, పాలమంగళం రవి, శంకర్, సుకుమార్, ముత్యాల క ృష?, శివ యాదవ్, శ్రీవారి సురేష్, ఫోటో ఫరీద్, పూడి రవికుమార్, ఆవుల శ్రీనివాసులు, బుల్లెట్ జయశ్యామ, అశోక్, చిన్నబ్బా, ముని క ృషా?రెడ్డి, ముని కుమార్, బాల సుధీర్, సాయి, తదితరులు పాల్గొన్నారు

# డప్పు కళాకారులను ఆదుకోవాలి



శ్రీకాళహస్తి **కదిలించే వార్త డిసెంబర్ 10 :** డప్పు కళాకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో బుధవారం డప్పు కళాకారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర బడ్జెట్లో డప్పు కళాకారుల సంక్షేమం కోసం నిధులు కేటాయించాలని వెంకటయ్య డిమాండ్ చేశారు. ప్రతి కళాకారుడి కుటుంబానికి గుర్తింపు కార్డులతో పాటు రెండెకరాల సాగు భూమిని పంపిణీ చేయాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో 60 శాతం రాయితీ, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవిత, ప్రమాద బీమాను కల్పిస్తూ కళాకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలు చొప్పున కుటుంబానికి పరిహారంగా అందజేయాలని సూచించారు. కలెక్టర్ గ్రౌండింగ్ నిధుల ద్వారా డప్పు పరికరాలు కొనుగోలు చేసి ఇవ్వాలని కోరారు. మండలానికో డప్పు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, నాయకులు దేశండి అరుణాచలం, రెడ్డిపల్లి సురేష్, రాగిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభం

### ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 10 :** పులివెందులలోని క్రీడా మైదానంలో అండర్-17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, మరియు పులివెందుల మున్సిపల్ యువ నాయకుడు దుంప వెంకటేశ్వర రెడ్డి. ?అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా విజయ్ మాట్లాడుతూ హాకీ ఒక జట్టు క్రీడ, కాబట్టి ఆటగాళ్ల మధ్య సహకారం చాలా ముఖ్యం. ఒక్కరు లేదా ఇద్దరు ఆటగాళ్లపై ఆధారపడకుండా మొత్తం జట్టు కలిసి పనిచేయాలని,బంతిని వెనుక వైపు నుండి అందుకునే నైపుణ్యం కూడా అవసరమని, ఆటగాళ్లు చాలా దూరం పరుగెత్తాల్సి ఉంటుంది కాబట్టి, మంచి ఫిట్‌నెస్ అవసరమని సూచనలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కడపకు తరలించిన కోటి సంతకాల పుస్తకాలు

### జెండా ఊపి సాగనంపిన వైయస్ మనోహర్ రెడ్డి వైకాపా నాయకులు



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 10 :**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పిలుపునిచ్చిన తరుణంలో పులివెందుల నియోజకవర్గం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నాయకులు గ్రామాలలో పట్టణాలలో నిర్వహించారు. మీ సంతకాల సేకరణ పుస్తకాలను పట్టణములోని జగన్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు అందజేశారు. అందులో భాగంగా బుధవారం కోటి సంతకాల సేకరణ పుస్తకాలను కడపకు తరలించే తరుణంలో కోటి సంతకాల సేకరణ పుస్తకాలను తీసుకువెళ్తున్న జీపుకు నియోజకవర్గం వైకాపా నాయకులు, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్ ,సాంబశివారెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, తదితర వైకాపా నాయకులు జండా ఊపి సాగనంపారు. ఈ సందరరేగా వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని వారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ప్రభుత్వము ఉపసంహరించుకోవాలన్నారు . రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది స్వఛరేదంగా వచ్చి కోటి సంతకాల సేకరణలో సంతకాలు చేయడం జరిగిందన్నారు. పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా 90 వేల పైచిలుకు సంతకాలు స్వఛరేదంగా ప్రజలు చేయడం జరిగిందన్నారు. అందులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, లు కూడా సంతకాలు చేయడం జరిగిందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే వైకాపా ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉద్దీక ృతం చేస్తామన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అన్నిటిని విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జగన్మోహన్ రెడ్డి, నాగేంద్రారెడ్డి, కోళ్ల భాస్కర్, చెన్నూరు కార్తీక్, రవి, తదితరులు పాల్గొన్నారు

## మానవహక్కుల దినోత్సవ సందరరేగా

# దివ్యాంగులకు బ్లాంకెట్స్ వితరణ

### దివ్యాంగుల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత.

### వేముల మండల వెలుగు ఏపిఎం ఆంజనేయులు



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 10 :** అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో భాగంగా, హ్యూమన్ రైట్స్ డే సందరరేగా, పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ దివ్యాంగుల నెట్వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంజనేయులు, పోలీసు అధికారులతో కలిసి దివ్యాంగుల సూర్తిప్రదాతలు లూయీ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం అర్బన్ సీఐ సీతారామిరెడ్డి సమకూర్చిన బ్లాంకెట్స్ (దుప్పట్ల)ను 30మంది దివ్యాంగులకు ట్రాఫిక్ పోలీసు అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం ఈకార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్స్ వి. శ్రీనివాసులు, జి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో వివక్షతకు గురైన దివ్యాంగులకు తమవంతు చేయూతనందించేందుకు వంద శాతం సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వేముల వెలుగు సహాయ ప్రాజెక్టు మేనేజర్ దేరంగుల ఆంజనేయులు, పట్టణ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్స్ వి.శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, వికలాంగుల సంఘ కార్యవర్గ సభ్యులు సాయి కుమార్, బషీర్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికులకు శ్రీవారి దర్శనం తప్పనిసరి

### కాంగ్రెస్ పాలలోని టీటీడీ అభివ ృద్ధి

### మోడీ చేసింది రాజకీయ ప్రేరేపితం

### పరకామణి లో దొంగతనం చేసిన వారికి శిక్ష తప్పదు

### మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్




తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 10 :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శన భాగ్యం స్థానికులైన తిరుపతి వాసులకు తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత టిటిడి యాజమాన్యంపై ఉందని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ తెలిపారు తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పాలనలో టీటీడీ అభివ ృద్ధి జరిగిందని అప్పట్లో కేవలం 25 రూపాయలు కే శ్రీవారి దర్శనం ప్రత్యేక సదుపాయం కల్పించడం జరిగిందన్నారు అయితే నేడు శ్రీవారి వైకుంఠ దర్శనం కల్పించుటలో టీటీడీ అధికారులు స్థానికులను చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిటిడి ఎవరు అబ్బ సొత్తు కాదని ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు. అయితే నేడు టిటిడి పై సర్వాధికారం తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీలే అనుభవిస్తున్నారని తెలిపారు. విఐపి బ్రేక్ దర్శనాలలో కేవలం ఒక ఎస్సీ, ఎస్టీ బీసీ సామాన్య భక్తులకు అందటం లేదన్నారు. మోడీ నెహ్రూపై చేసిన విమర్శలు సద్విమర్శలు కావని కేవలం రాజకీయపత్రం అన్నారు. ఈ సందరరేగా మోడీ చేసిన వ్యాఖ్యలపై ఖండిస్తున్నామని తెలిపారు. జాతీయగీతం గాంధీ సూచనలపై రవినాథ్ ఠాగూర్ మదనపల్లిలో బీసెంట్ కళాశాలలో అన్ని రీసెంట్ సహచరియంతో స్వర పరిచయం జరిగిందన్నారు. మోడీ కేవలం నాలుగో తరగతి వరకే చదివారని ఆయనకు కేరింతలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.. నేడు న్యాయ వ్యవస్థలు కూడా సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వ్యవస్థలను అడ్డం పెట్టుకొని పాలన సాగిస్తోందని విమర్శించారు. టీటీడీ పరకామణిలో టీటీడీ పరకామణిలో చిన్న దొంగతనమైన అందుకు శిక్ష అనుభవించాల్సి ఉందని ఆయన తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యార్లపల్లి గోపి రవి కాంగ్రెస్ యువజన నగర అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ తేజ శాంతమ్మతదితరులు పాల్గొన్నారు

# రైతు సేవా కేంద్రం సిబ్బందికి అరటి సిగటొక ఆకుమచ్చ నివారణ చర్యలు పై శిక్షణ

### ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్ర కుమార్ ,





పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 10 :** పులివెందుల ఎంపీడీఓ ఆఫీస్ నందు గల మీటింగ్ హాల్ లో పులివెందుల నియోజకవర్గ రైతు సేవా కేంద్రం సిబ్బందికి అరటి సిగటొక ఆకుమచ్చ తెగులు నివారణ మరియు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు మరియు గెలల యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అరటి పరిశోధనా స్థానం, కొవ్వూరు సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్ర కుమార్ , ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు పి రవిచంద్ర బాబు పాల్గొనడం జరిగింది. శాస్త్రవేత్త డాక్టర్. రవీంద్ర కుమార్ మాట్లాడుతూ అరటి పంటలో ఎరువులు వేయటం అనేది మొక్కలు నాటిన 20 రోజుల నుండి ప్రారంభించాలని, 7 నెలల వరకు అరటి కి వదల్సిన ఎరువులలో 80% వేసుకోవాలని మిగతా 20 % గెల వేసిన తర్వాత వేసుకోవాలని, గెల వేసిన తర్వాత మొక్కకు మనం ఎంత ఎరువులు వేసిన తక్కువ గ తీసుకుంటుందని తెలియజేసారు, అరటి లో మొక్కలు నాటిన తర్వాత రోజుకు 10 లీటర్ నీరు ఒక మొక్కకు, పెరుగుదళ దశలో 15-20 లీటర్లు నీరు, గెల వేసిన తర్వాత వేసవి కాలం లో చెట్టుకు 25-30 లీటర్లు నీరు అవసరం అవుతుందని తెలియజేశారు. అరటి లో కాయల మీద తామర పురుగుల ఉద ృతుని తగ్గించడానికి అరటి మొగ్గ మొక్క మీద నిటారుగా ఉన్న దశలో ఇమిడాక్లోప్రిడ్ 0.6 %ఎమ్మె%/ లీటర్లు నీటికి కలుపుకొని ఒక్కొక్క మొగ్గకు 50-100 మిల్లి లీటర్లు మందు ద్రావణం వెళ్లేలా సూది తో ఇంజక్షన్ వేసుకోవాలని, గెల నాణ్యత పెరిగే దానికి 0:0:50 5 గ్రాములు గెలకు పిచికారి చేసుకోవాలని, గెలలకు తోడుగులు వేసుకోవాలని తెలియజేసారు. సిగటోక ఆకుమచ్చ తెగులు వ్యాపించిన తోటల్లో ఆకులు తక్కువై కాయలు మాగే అవకాశం ఉందని తక్కువ తీక్షణత కలిగిన మందుల నుండి ఎక్కువ తీక్షణత కల మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అరటి ఆకులపై మచ్చలు కనిపించక ముందు క్లోరోతలోనిల్ 2 జి ఎమ్/ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని, ఆకులపై మచ్చలు కనిపించిన తర్వాత ప్రొపెకోనాజోలు 1 ఎమ్ ఎల్/ లీటర్ నీటికి ం మినరల్ ఆయిల్ 10 ఎమ్ ఎల్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి. గెల వేసిన తర్వాత ట్రైఫ్లోక్సి స్ట్రోబిన్ ం టెబుకోనాజోలు 1.4 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలియ జేశారు. ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్ర బాబు మాట్లాడుతూ అరటి గెలలకు మొగ్గ ఇంజక్షన్లు మరియు గెలలకు తొడుగులు వేసుకున్నట్లయితే ఉద్యాన శాఖ వారు 50% రాయితీ 25500 ఇస్తారని తెలియజేశారు కాయ నాణ్యతను పెంపొందించుకునే దానికి గెలవేసిన వెంటనే తామర పురుగులను నివారించేందుకు తగిన మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. జాతీయ వెదురు పథకం క్రింద హెక్టారు కు 400 వెదురు మొక్కలు నాటుకున్నాట్లయితే మొదటి సంవత్సరం 36000/- హెక్టారు కు రెండవ సంవత్సరం 24000/- హెక్టారు కు సబ్సిడీ ఇస్తారని తెలియజేసారు. గెట్ల పైన నాటుకున్నాట్లయితే మొక్కకు మొదటి సంవత్సరం 90/- రెండవ సంవత్సరం 60/- ఇస్తారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో , ఉద్యాన అధికారి పులివెందుల, గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి గారు మాట్లాడుతు ఇటీవల కురిసిన వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉద ృతి పెరిగే అవకాశం ఉందని అందువలన మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తెమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా మరియు పోటాష్ లను డ్రిప్ లో పంపించాలని తెలియజేసారు. జరిగింది.

## టైలింగ్ పాండ్ సమస్యపై స్పందించిన

# టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి



వేముల **కదిలించే వార్త డిసెంబర్ 10 :** వేముల మండలం తుమ్మలపల్లి వద్ద ఉన్న యురేనియం వ్యక్తాలతో కొట్టాల గ్రామ ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారు సమస్యలపై బీటెక్ రవి స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యురేనియం వ్యర్థాలతో రేడియేషన్ ప్రభావం కేకే కొట్టాల గ్రామ ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారు గాలి వీస్తే దాని ప్రభావంతో సమస్య లు ఎదుర్కొంటున్నారు. యురేనియం వ్యర్థాలు వచ్చి చేరే టైల్ పాండ్ నుంచి భూమిలో ఇంకి పొల్యూషన్ అయ్యాయి. భూములు, బీరుంకలు దీనిపై కలెక్టర్ గ్రామస్తులు, యూసీఎల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.గతంలో మొబ్బు చింతల పల్లి, కేకే కొట్టాల గ్రామంలో 450 ఎకరాలకు నోటిపై చేసి. భూములు. తీసుకుంటున్నాం.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద పులివెందులలో పునరావాసం కల్పిస్తామని కలెక్టర్ హమీ తెలిపారు. యురేనియం జిఎం , ఇతర అధికారులు కలెక్టర్ చర్చలో పాల్గొన్నారు.. సిఎండి ద ృష్టికి తీసుకు వెళ్ళేందుకు ఈ ప్రాంతంలోని వారితో కలిసి మాట్లాడేందుకు అంగీకరించారు. యూసిల్ ఉన్నతాదూకారులతో మాట్లాడి ఏప్రిల్, మే లోగా భూములు తీసుకునేలా చర్యలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులలో సేవా భావంతో

# పాటు పర్యావరణ స్పృహ అవసరం:

### పులివెందుల జడ్పీటీసీలి మారెడ్డి లతా రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 10 :** పులివెందుల మండలంలోని నలపురెడ్డి పల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ యూనిట్-2 కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆమె పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటారు. అనంతరం ఆమె విద్యార్థులను




ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్.ఎస్.ఎస్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవా గుణం అలవడుతుందని తెలిపారు. చదువుతో పాటు సమాజ సేవలోనూ విద్యార్థులు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు లతా రెడ్డి బహుమతులు అందజేశారు. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఉపాధ్యాయ బ ృందం, స్థానిక నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బసిరెడ్డి నాగయ్య గారి ఆరాధన

# మహోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి,



సింహాద్రిపురం **కదిలించే వార్త డిసెంబర్ 10 :**యల్లనూరు. అనంతపురం జిల్లా ,ఎల్లనూరు మండలం, దంతలపల్లి గ్రామంలో బుధవారం సామల శివ నాగిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో బసిరెడ్డి నాగయ్య 95వ పుణ్య ఆరాధన మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యులు ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి , రాచకొండ జానకిరామ శర్మ, తెరా పుల్లారెడ్డిపాల్గొన్నారు. వెలిదండ్ల నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన అభివ ృద్ధి కారణంగా అదుతేమైన అభివ ృద్ధిని సాధించినప్పటికీ మరొకవైపు గతంలో ఎన్నడు లేని విధంగా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక సన్నివేశాలు ,ఆధ్యాత్మికవేత్తలతో సమావేశాలు ఆధునిక మానవునికి ప్రశాంతిని ప్రసాదిస్తాయన్నారు. సమాజంలో సన్మార్గము తగ్గిపోయి దుర్మార్గం పెరిగిపోయినప్పుడు అవధూతలు అవతరిస్తారని, అటువంటి అవధూతే బసిరెడ్డి, నాగయ్య ని అన్నారు. రామాయణం ,మహాభారతం ,మహా భాగవతం ఈ పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని ,సమాజానికి నిత్య దిక్సూచికలని అన్నారు. రామాయణం ఆదర్శ శాస్త్రం కాగా ,మహాభారతం నీతి శాస్త్రం, ధర్మశాస్త్రమని ,మహాభాగవతం మోక్షశాస్త్రమని వరి?ంచారు. శ్రీమన్నారాయనుని దశావతారాల వర?న వైభవమే మహాభాగవతమన్నారు .ప్రహ్లాదుడు , ధ్రువుడు,అంబరీష్యుడు, ముచికుందుడు ,కుచేలుడు ఇలాంటి భాగవతుల కథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే మోక్షశాస్త్రమే భాగవతం అన్నారు. భాగవతాన్ని భక్తితో పటించినా, విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.కలియుగ ఆరంభంలో, గంగానది తీరంలోశుక మహర్షి ఆధ్వర్యంలో భాగవత సప్తాహాన్ని నిర్వహించి పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి. ఈ ప్రేరణతో 1969 లోనే సామల జయరామిరెడ్డి ,కుల్లాయప్ప చౌదరి భాగవత భక్త సమాజాన్ని స్థాపించడం సంతోషదాయకమన్నారు .భాగవతులు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటూ సమాజానికి ఆధ్యాత్మిక పరిమళాలు ప్రసరింప చేస్తూ సమాజంలో శాంతి సుస్థితులను నెలకొల్పేందుకు క ృషి చేస్తున్నారు .కానీ వారిలో అనేకమంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారు .కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించినట్లుగానే భాగవత కళాకారులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో భాగవతులు కర? రామ కంచిరెడ్డి, యాగంటి బాలక ృషా?రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ ,చిన్నకోట్ల నాగరాజు , నామా వినయ్ ,బోయిలకుంట్ల బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు

# పొనుగంటి చైతన్య అక్రమ అరెస్ట్

### తాడేపల్లిలో అరెస్టు దుగ్గిరాల తరలింపు

### ఖండించిన క జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి మంచాల శ్యామ్



కమలాపురం**కదిలించే వార్త డిసెంబర్ 10 :** రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు పొనుగంటి చైతన్య అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని కడప జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి మంచాల విలేకరుల సమావేశంలో అన్నారు ఆయన మాట్లాడుతూ ఉద్రిక్తంగా మారిన విద్యార్థి ఉద్యమంఫీజు పోరుపై లాఠీల హోరు విద్యార్థులపై ఖాకీ క్రౌర్యం కొట్టుకుంటూ పోలీసులు ఈడ్చి పడేశారన్నారు అలాగేరాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షున్ని తాడేపల్లిలో అరెస్టు దుగ్గిరాల కు తరలించారు.వారు కరడుగట్టిన తీవ్రవాదులు కారు.. కాకలు తీరిన కిరాతకులు అంతకన్నా కాదు.. వారంతా విద్యార్థులు! ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసి తమ చదువుకు పట్టిన గ్రహణం తొలగించాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినా పోలీసులు వారిపై విరుచుకుపడ్డారు. పై నుంచి ఎవరో ఆదేశాలు జారీ చేసినట్లు ఒక్కసారిగా లాఠీలు ఝులిపించారు. ఖాకీ క్రౌర్యాన్ని విద్యార్థులకు రుచి చూపించారు. బూటు కాళ్ళతో కొట్టుకుంటూ.. రోడ్డుపై ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి బలవంతంగా పోలీసు వ్యానులో కుక్కేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పొనుగంటి చైతన్య ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నప్పటికీ.. దాన్ని ఎలాగైనా భగ్నం చేయాలన్న పట్టుదలతో పోలీసులు విద్యార్థులపై జులుం చేశారు. దొరికినోళ్ళను దొరికినట్లు చావబాదుతూ దొంగల మాదిరి పోలీసు వ్యానులో ఎక్కించి పలు స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేయించుకుంటూ చివరికి దుగ్గిరాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కూటమి ప్రభుత్వం విద్యార్థుల పట్ల వ్యవహారిస్తున్న తీరును మార్చుకోకపోతే తీవ్ర స్థాయిలో జిల్లా ల వారీగా విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమాలు చెపాడుతామని హెచ్చరిస్తున్నాం

## దీర్ఘకాలిక పన్ను బకాయిదారులకు

# రెడ్ నోటీసులు ఇవ్వండి

### కమిషనర్ ఎన్. మౌర్య



తిరుపతి కార్పొరేషన్**కదిలించే వార్త డిసెంబర్ 10 :** తిరుపతి 10నగర కార్యాలయంలో నగరంలో దీరకాలికంగా పెండింగ్లో ఉన్న పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇచ్చి వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు తదితర అంశాలపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా వార్డుల పరిధిలో పన్నుల వసూళ్లపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలు వార్డుల్లో దీరకాలింగా ఉన్న పెండింగ్లో ఉన్న వాటిని గుర్తించి రెడ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అప్పటికి స్పందించని వారి కొళాయి, డ్రైనేజీ కనెక్షన్లు కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తమ వార్డుల పరిధిలో అన్ని తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తుల బకాయిలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో పాటు అన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో అందరూ సక్రమంగా ఉండాలని, ఎటువంటి సమస్యలు ఉన్నా పై అధికారులు ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. పన్నులు వసూళ్లలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వివిధ కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు

# గ్రామ సచివాలయాల పరిపాలన

### నూతన మండల గ్రామ సచివాలయ కార్యాలయం ప్రారంభం



వేముల **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ సచివాలయాల పరిపాలన సౌభల్యం కోసం ప్రభుత్వం నూతనంగా మండల కేంద్రాలలో గ్రామ సచివాలయాల కార్యాలయాలను ప్రారంభించిన నేపథ్యంలో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయావరణంలో నూతన మండల గ్రామ సచివాలయాల పర్యవేక్షణ కార్యాలయాన్ని టిడిపి నేత పేర్ల శేషారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు కుమార్ రంగయ్య,క ృష?య్య,డిప్యూటీ తహసిల్దార్ జగదీష్ బాబు,గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి ఎంపీడీవో గంగాదేవి ప్రారంభించారు. ఈ సందరరేగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల పరిపాలన మరియు పర్యవేక్షణ కోసం ప్రభుత్వం నూతనంగా ఈ కార్యాలయాలను ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యాలయం పర్యవేక్షణ మొత్తం డిప్యూటీ ఎంపీడీవో క ృష?య్య పర్యవేక్షణలో కార్యాలయం పనిచేస్తుందని అలాగే సిబ్బంది కూడా ప్రజలకు మెరుగైన సేవలను గ్రామ వార్డు సచివాలయం ద్వారా అందించాలని ఏమైనా సమస్యలుంటే తమ ద ృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. గ్రామ వార్డు పరిపాలన పర్యవేక్షణ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓ క ృష?య్య, మరో ఇద్దరు గ్రామ సచివాలయం సిబ్బంది పనిచేయునున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు,గ్రామ సచివాలయ సిబ్బంది,టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో 'పేక్స్ ఇండియా'

# నీటి నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం



శ్రీసిటీ **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** శ్రీసిటీలోని పేక్స్ ఎన్విరాన్మెంటల్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ ఆవరణలో ఏర్పాటు చేసిన అత్యాధునిక నీటి/మురుగునీటి నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ల్యాబ్ ప్రారంభోత్సవం సందరరేగా డా. సన్నారెడ్డి మాట్లాడుతూ, శ్రీసిటీని 'క్లీన్ గ్రీన్' పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ఇది మరో మైలురాయిగా అభివరి?ంచారు. దీని ద్వారా పరిశ్రమలకు వేగవంతమైన, ఖచ్చితమైన, విశ్వసనీయ నీటి పరీక్షా సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. 2015లో పేక్స్ ఇండియా తమ ప్లాంట్ ఏర్పాటుకు వివిధ ప్రాంతాలు పరిశీలిస్తున్న తరుణంలో, గ్రీన్ ఎనర్జీలో ప్రపంచవ్యాప్త ప్రాధాన్యత కలిగిన ఆ సంస్థను శ్రీసిటీకి తెచ్చేందుకు తాము క ృషి చేసినట్లు తెలిపారు. ల్యాబ్ ఏర్పాటు ద్వారా పేక్స్ ఇండియా సంస్థ శ్రీసిటీ సుస్థిర పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.పేక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ సంగమేశ్వరన్ మాట్లాడుతూ, ఈ కొత్త ల్యాబ్ 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచనకు అనుగుణంగా అత్యాధునిక టెస్టింగ్ సేవలను అందిస్తుందన్నారు. శ్రీసిటీ పరిశ్రమలు మరియు పరిసర ఇతర సంస్థలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.సంస్థ వైస్ ప్రెసిడెంట్ (మాన్యుఫ్యాక్చరింగ్ అప్లికేషన్) గణేష్ చిదంబరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు ల్యాబ్ గురించి వివరించారు. యూరోపియన్ ప్రమాణాలతో అభివ ృద్ధి చేసిన ఈ సదుపాయంలో 30కి పైగా అంశాలలో నీరు, మురుగునీరుకు సంబంధించిన సర్టిఫైడ్ టెస్టింగ్ అందుబాటులో ఉందని తెలిపారు. ముఖ్యంగా, ప్రత్యేక బయోమెథేన్ పొటెన్షియల్ టెస్టింగ్ ద్వారా పరిశ్రమలు బయోగ్యాస్ రికవరీ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని చెప్పారు.కాగా, నెదర్లాండ్స్కు చెందిన పేక్స్ ఇండియా కంపెనీ 2016లో ?30 కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో ఉత్పత్తి యూనిట్ను స్థాపించింది. పల్ప్ అండ్ పేపర్, ఫుడ్ అండ్ బెవరేజెస్, పెట్రోకెమికల్ రంగాలకు అధునాతన రియాక్టర్ భాగాలను ఇది తయారు చేస్తుంది. ప్రస్తుతం దీనిని అనుబంధంగా ల్యాబ్ ఏర్పాటు ద్వారా టెస్టింగ్ సేవలు అందించనుంది.

# గ్రామ కమిటీ సమావేశం



లింగాల **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** లింగాల మండలం పరిధిలోని రామ నూతనపల్లి గ్రామంలో గురువారం వైకాపా మండల కన్వీనర్ యం అంబకపల్లి బాబురెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించార్ను ఈ సమావేశంలో గ్రామాలను సభ్యులను గ్రామ కమిటీలుగా ఎన్నుకున్నార్ను ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇరికిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి,చప్పిడి నాగేంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ గంగిరెడ్డి శివ శంకర్ రెడ్డి పోచంరెడ్డి ప్రదీప్ కుమార్ రెడ్డి కత్తి రాధ రెడ్డి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నార్ను

## ఘనంగా ముగిసిన ఎన్.ఎస్.ఎస్.2 స్పెషల్ క్యాంప్



పులివెందుల రూరల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** పులివెందుల మండల పరిధిలోని నలుపు రెడ్డి పల్లె గ్రామంలో గత ఆరు రోజులుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వారు ఎన్.ఎస్.ఎస్-2 స్పెషల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ గ్రామంలో జెడ్.పి.హైస్కూల్లో ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా మొదటగా ప్రిన్సిపల్ వచ్చిన ప్రముఖులను స్వాగతిస్తూ కళాశాల విద్యార్థినిలు(50 మంది)ఈ వారం రోజులు చేసిన వివిధ కార్యక్రమాలైనటువంటి పరిసరాల పరిశు భ్రత,మొక్కలు నాటడం,హెల్త్ క్యాంపు నిర్వహణ,సహజ వనరులైనటువంటి నీరు విద్యుత్తు వినియోగంలో పొదుపు పాటించాలని అవగాహన ర్యాలీ చేసినందుకు అభినందించారు.వీటితో పాటు ఊరి ప్రముఖుల అందరికి కార్యక్రమం విజయవంతం కావడానికి కారణమైన వారికి క ృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యఅతిథి అయినటువంటి పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా మాట్లాడుతూ సామాజిక సేవా ద ృక్పథంతో విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషదాయకంగా ఉందని అభినందించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మా ఊరి ఆసుపత్రి పరిసరాలు అన్నింటిని శుభ్రపరచి మాతో మొక్కలు నాటించడం మాకెంతో సంతోషకరమైన విషయమని అన్నారు.వైస్ ప్రిన్సిపల్



డా.సి.బాలనారాయణ మాట్లాడుతూ మా విద్యార్థినిలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన అందరికి ఈ సందరరేగా పేరుపేరున క ృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్.ఎస్.ఎస్.2 పి.ఓ.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ గురించి క్లుప్తంగా విద్యార్థులకు తెలియజేస్తూ చదువుతోపాటు సామాజిక సేవా ద ృక్పథాన్ని పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆటలపోటీలలో పాల్గొన్న విద్యార్థినులకు బహుమతులను అందజేశారు.

# రైతు సేవా కేంద్రం సిబ్బందికి అరటి సిగటొక ఆకుమచ్చ నివారణ చర్యలు పై శిక్షణ

### ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్ర కుమార్ ,





పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** పులివెందుల ఎంపీడీఓ ఆఫీస్ నందు గల మీటింగ్ హాల్ లో పులివెందుల నియోజకవర్గ రైతు సేవా కేంద్రం సిబ్బందికి అరటి సిగటొక ఆకుమచ్చ తెగులు నివారణ మరియు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు మరియు గెలల యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అరటి పరిశోధనా స్థానం, కొవ్వూరు సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్ర కుమార్ , ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు పి రవిచంద్ర బాబు పాల్గొనడం జరిగింది. శాస్త్రవేత్త డాక్టర్. రవీంద్ర కుమార్ మాట్లాడుతూ అరటి పంటలో ఎరువులు వేయటం అనేది మొక్కలు నాటిన 20 రోజుల నుండి ప్రారంభించాలని, 7 నెలల వరకు అరటి కి వదల్సిన ఎరువులలో 80% వేసుకోవాలని మిగతా 20 % గెల వేసిన తర్వాత వేసుకోవాలని, గెల వేసిన తర్వాత మొక్కకు మనం ఎంత ఎరువులు వేసిన తక్కువ గ తీసుకుంటుందని తెలియజేసారు, అరటి లో మొక్కలు నాటిన తర్వాత రోజుకు 10 లీటర్ నీరు ఒక మొక్కకు, పెరుగుదళ దశలో 15-20 లీటర్లు నీరు, గెల వేసిన తర్వాత వేసవి కాలం లో చెట్టుకు 25-30 లీటర్లు నీరు అవసరం అవుతుందని తెలియజేశారు. అరటి లో కాయల మీద తామర పురుగుల ఉద ృతుని తగ్గించడానికి అరటి మొగ్గ మొక్క మీద నిటారుగా ఉన్న దశలో ఇమిడాక్లోప్రిడ్ 0.6 %ఎమ్/%/ లీటర్లు నీటికి కలుపుకొని ఒక్కొక్క మొగ్గకు 50-100 మిల్లి లీటర్లు మందు ద్రావణం వెళ్లేలా సూది తో ఇంజక్షన్ వేసుకోవాలని, గెల నాణ్యత పెరిగే దానికి 0:0:50 5 గ్రాములు గెలకు పిచికారి చేసుకోవాలని, గెలలకు తొడుగులు వేసుకోవాలని తెలియజేసారు. సిగటోక ఆకుమచ్చ తెగులు వ్యాపించిన తోటల్లో ఆకులు తక్కువై కాయలు మాగే అవకాశం ఉందని తక్కువ తీక్షణత కలిగిన మందుల నుండి ఎక్కువ తీక్షణత కల మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అరటి ఆకులపై మచ్చలు కనిపించక ముందు క్లోరోతలోనిల్ 2 జి ఎమ్/ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని, ఆకులపై మచ్చలు కనిపించిన తర్వాత ప్రొపెకోనాజోలు 1 ఎమ్ ఎల్/ లీటర్ నీటికి ం మినరల్ ఆయిల్ 10 ఎమ్ ఎల్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి. గెల వేసిన తర్వాత ట్రైఫ్లోక్సి స్ట్రోబిన్ ం టెబుకోనాజోలు 1.4 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలియ జేశారు. ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్ర బాబు మాట్లాడుతూ అరటి గెలలకు మొగ్గ ఇంజక్షన్లు మరియు గెలలకు తొడుగులు వేసుకున్నట్లయితే ఉద్యాన శాఖ వారు 50% రాయితీ 25500 ఇస్తారని తెలియజేశారు కాయ నాణ్యతను పెంపొందించుకునే దానికి గెలవేసిన వెంటనే తామర పురుగులను నివారించేందుకు తగిన మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. జాతీయ వెదురు పథకం క్రింద హెక్టారు కు 400 వెదురు మొక్కలు నాటుకున్నాట్లయితే మొదటి సంవత్సరం 36000/- హెక్టారు కు రెండవ సంవత్సరం 24000/- హెక్టారు కు సబ్సిడీ ఇస్తారని తెలియజేసారు. గెట్ల పైన నాటుకున్నాట్లయితే మొక్కకు మొదటి సంవత్సరం 90/- రెండవ సంవత్సరం 60/- ఇస్తారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో , ఉద్యాన అధికారి పులివెందుల, గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి గారు మాట్లాడుతు ఇటీవల కురిసిన వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉద ృతి పెరిగే అవకాశం ఉందని అందువలన మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తెమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా మరియు పోటాష్ లను డ్రిప్ లో పంపించాలని తెలియజేసారు. జరిగింది.

# రాయల చెరువు ఋ అనుపల్లె ఆర్ అండ్ బి రహదారికి మహర్దశ.

### ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో తారురోడ్డు అభివ ృద్ధి.

### అభివ ృద్ధి ప్రదాత పులివర్తి నానికి ప్రజాభినందనలు.





తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** మండలంలోని రాయల చెరువు కట్ట నుండి అనుపల్లె వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి అభివ ృద్ధికి మహర్దశ పట్టింది. రాయలచెరువు - అనుపల్లె రహదారిని పాతికేళ్ల క్రితం తారు రోడ్డు నిర్మించారు. అప్పటినుండి ఆ రోడ్డు అభివ ృద్ధి గురించి గత పాలకులు పట్టించుకోలేదు.... మరమ్మతులకు నోచుకోక వర్షాలకు గుంతలమైమయ్యాయి... ఆ రోడ్లో ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన పడేవారు. 2024వ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) ని రాయల చెరువు రోడ్డు అభివ ృద్ధి గురించి అడగడంతో నేను ఎమ్మెల్యే అయిన వెంటనే ఆ రోడ్డును అభివ ృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అయిన తర్వాత చంద్రగిరి నియోజకవర్గ అభివ ృద్ధి లక్ష్యంగా దశలవారీగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్లను కలిసి విడతల వారీగా నిధులు మంజూరు చేయించుకుని అభివ ృద్ధి పనులను పరుగులు పెట్టిస్తూ నియోజకవర్గ అభివ ృద్ధి ప్రదాతగా ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలోని రాయల చెరువు కట్ట నుండి అనుపల్లె పంచాయతీ నూతుగుంటపల్లి వరకు సుమారు రూ. కోటి రూపాయలతో తా రోడ్డును నిర్మింప చేస్తున్నారు. తారు రోడ్డు నిర్మాణ పనులు కూడా ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణలో చురుకుగా సాగుతున్నాయి. తిమ్మరాజు పల్లి, సురావారిపల్లి,, గొల్లపల్లి, తిమ్మరాజు పల్లి హరిజనవాడ గ్రామాలలో 600 మీటర్ల మేరకు సిమెంట్ రోడ్లు నిర్మించనున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. రాయల చెరువు నుండి అనుపల్లె వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారు. త్వరలో టెండర్లు పిలిచి, గుత్తేదారి ద్వారా డబుల్ రోడ్డు ను కూడా నిర్మిస్తామని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. అబ్బా.... అనుపల్లె తారు రోడ్డు అదుతేంగా నిర్మిస్తున్నారంటూ వాహన చోదకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాయల చెరువు కట్ట నుండి అనుపల్లె వరకు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టుతున్నందుకు ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని), ఆర్ అండ్ బి అధికారులకు గ్రామాల ప్రజలు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేస్తున్నారు.





**ఫోటో రైట్ అప్స్**

1. చురుకుగా సాగుతున్న అనుపల్లె తారు రోడ్డు నిర్మాణం.
2. చంద్రప్ప నాయుడు కండ్రిగ వద్ద తారు రోడ్డు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు.

## పైడిపాలెం గ్రామంలో కోర్ కమిటీ సమావేశ కార్యక్రమం





సింహాద్రిపురం**కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామంలో కోర్ కమిటీ సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పరిశీలకులు ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, పరిశీలకులు జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి, సర్పంచ్ శివారెడ్డి, ఐటీ విభాగం గోవర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రుషికేశ్వర్ రెడ్డి, మైనారిటీ పులివెందుల నియోజకవర్గం ముల్లా బషీర్, సోషల్ మీడియా విభాగం ముల్ల బిలాల్, పల్లెటి క ృష?, అన్నం సురేష్ చేనేత కార్మిక అధ్యక్షుడు ఈశ్వరయ్య, ఎస్సీ ఉపాధ్యక్షుడు రేలా నాగరాజు, చుక్క శ్రీకాంత్ సోషల్ మీడియా మరియు ఆ గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ ల విద్యార్థులను మోసగిస్తున్న కూటమి

### ఏ ఐ ఎస్ ఏ కడప జిల్లా కో కన్వీనర్ దినేష్ కుమార్



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** రాష్ట్ర ప్రభుత్వం 2026 మార్చి 16 నుంచి 10వ క్లాస్ ఎగ్జామ్స్ షెడ్యులు వదిలింది ఇది అందరికి తెలిసిన విషయమే అయితే. బిసి సంక్షేమ శాఖ ఈ ఏడాది నవంబర్ ఒకటిన రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలోని బిసి హాస్టల్ విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక రూపొందించింది. దీనిని అమలులో భాగంలో హాస్టల్ విద్యార్థులకు 3 గ్రేడ్ లుగా విభజించింది. అందులో వై ఎస్ ఆర్ కడపలో 364 మిగతావి ఏ, బి, సి,. గ్రేడ్ల కింద విభజించింది అయితే హాస్టల్ లకు నెలవారీగా కీలక ప్రశ్నలు జవాబులతో కూడిన స్టడీ మెటీరియల్ ప్రభుత్వం నిలిపివేయడం. విద్యార్థులకు ఆందోళన నెలకొనింది. గతేదాది బిసి హాస్టల్ లోని 7వ తరగతి విద్యార్థులకు మనబడి అని 10 విద్యార్థులకు పాఠశాల పేరుతో మెటీరియల్ ను మంజూరు చేసింది , గత విద్య సంవత్సరంలో ని బిసి హాస్టల్స్ 77.22% ఉత్తీర?త శాతం విజయం సాధించింది, కడప జిల్లాలో ఈ శాతం 82.85పైగా వుంది మరి ఈ ఏడాది ఇంకా మెటీరియల్ సరఫరా కాకపోవడంతో ఫలితాలు పై గణనీయంగా పడే ప్రమాదం ఉందని అన్నారు విద్యార్థుల్లో తల్లి తండ్రులల్లో ఆందోళన ఉందని సి కేటగిరిలల్లో మరింత ఆందోళన ప్రభావం ఎక్కువగా ఈ ప్రభావం ఉందని వారన్నారు వెంటనే ప్రభుత్వం విద్యార్థులపై. నిర్లక్ష్యం వీడీ. మెటీరియల్ ను త్వరగా పంపాలని లేని పక్షంలో బిసి హాస్టల్ విద్యార్థులతో ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరిక చేసారు

# హిందూ సమాజంలో ఐక్యతే లక్ష్యం

### హిందూ సమ్మేళన సమితి నాయకులు



కడప**కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** రాష్ట్ర స్వయం సేవా సంస్థ ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో నిర్వహించే హిందూ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొని హిందూ సమాజంలోని ఐక్యతను చాటి చెప్పాలని హిందూ సమ్మేళన సమితి ప్రతినిధులు కోరారు.ఈ మేరకు కడప నగరంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశంలో దేశంలో హిందూ సమాజం కోసం ఎంతోమంది తమవంతుగా సేవలు అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా హిందువుల సమస్యలు తీర్చేందుకు అనేక ధార్మిక, సామాజిక సంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. నేడు భారతదేశంలో హిందూత్వం నిలబడి ఉందని చెప్పేప్పేందుకు దాని వెనుక ఎంతోమంది క ృషి ఉందన్నారు. ఈ హిందూ సమాజం అభ్యున్నతికి కష్టప్రడుతున్న సంస్థల్లో రాష్ట్ర స్వయం సేవా సంస్థ ప్రధానమైందన్నారు. హిందూ ధర్మం కాపాడేందుకు వందేళ్ల కిందట ఈ సంస్థను సా'పించి హిందువులకు అండగా నిలబడటం జరుగుతోందని వివరించారు. ఈ సంస్థ వంద సంవత్సరాలుపూర్తి చేసుకోవడంతోపాటు వారికి క ృతజ్ఞతగా పలు ప్రాంతాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ సమ్మేళనంలో ప్రముఖుల ప్రసంగాలు, ఆర్ఎస్ఎస్ సేవలు, హిందూ సమాజాన్ని చైతన్యవంతులను చేసే అంశాలను గురించి తెలియజేస్తారన్నారు. హిందువులకు రుణం తీర్చుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు భాస్కర్రెడ్డి, కార్యదర్శి శివకేశవ, శ్రీధర్, సతీష్తోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఉద్యమించాలి సంరక్షించాలి



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** మన హక్కుల కోసం మనం తెలుసుకోవాల్సిన చట్టాలు ఎన్నో ఉన్నాయని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ కోనయ్య పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని కడప శంకరాపురంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు లోకేష్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన కోమయ్య మాట్లాడుతూ స్వేఛ్ేసమానత్వం అనేది హక్కుగా భావించాలని స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు గడిచిన సామాన్యుల జీవితం అభద్రతాభావంలో ఉందన్నారు. సామాన్యుడకు చదువుకున్న వారికి చట్టాలు హక్కులు తెలియకపోవడం వల్లనే ఇంకా బానిసలుగా బతకాల్సిన పరిస్థితులు నెలకొన్న అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు జీవీ రమణ జిల్లా అధ్యక్షుడు లోకేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సమాన గౌరవం స్వేఛ్ే ఉండాలని సందేశాన్ని ఐక్యరాజ్యసమితి ఇచ్చిందన్నారు మానవ హక్కులంటే కేవలం చట్టాల్లో ఉన్న పదాలు కాదని జీవించే హక్కు మాట్లాడే హక్కు విద్య ఆరోగ్యం సమన్వత్వం గౌరవం ఇవన్నీ మనం ప్రతిరోజు అనుభవించాల్సిన విలువలను గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రతినిధులకు పంచిపెట్టారు ఈ సందరరేగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెండరాయుడు, కార్యదర్శిగా సుధాకర్,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా గంగావతి ని నియమించారు. కార్యక్రమంలో నాయకులు రవి,రాఘవ, రామక ృష?, చెంద్రయుడు, హేమంత్, సుధాకర్,జాకీర్, శిల్పారెడ్డి, ప్రణవతి, గంగావతి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే కాలం రాయలసీమకు

## మార్దశ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క ృషి, కేంద్ర ప్రభుత్వం చొరవతో రాబోయేకాలంలో రాయలసీమకు మహార్దశ పట్టనుందని తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం కడపలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాభివ ృద్ధిని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఈశాన్య రాష్ట్రాలైన జార?ండ్, వెస్ట్ బెంగాల్, బీహార్ తదితర ప్రాంతాలకు వర్తింపజేసే పూర్వోదయ స్కీమ్ మన రాష్ట్రానికి వర్తించేలా చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి క ృషితో రాష్ట్రానికి 40 వేల కోట్లు మంజూరు కానున్నాయన్నారు. మన రాష్ట్రంలోని పరిస్థితులు, ఆర్థికంగా ఇబ్బందులు ద ృష్టిలో పెట్టుకుని కేంద్రాన్ని ఒప్పించడంలో ముఖ్యమంత్రి క ృషి ప్రశంసనీయమన్నారు. కేంద్రం అందించే ఈ 40 వేల కోట్లలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తితోపాటు అన్ని నేషనల్ హైవేలు, గ్రామీణ ప్రాంత రోడ్లు, మౌలిక వసతుల కల్ప, సీమలో హార్టికల్చర్ అభివ ృద్ధి, 20 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర?ం పెంచేందుకు క ృషి జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం నుంచి ఎలాంటి గ్రాంటును తెచ్చుకోకుండా నిర్లక్ష్యం వహించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటిన్నర సంవత్సర కాలంలో వారు చేసిన అప్పులు, వడ్డీలు, అసలు కట్టేందుకు సరిపోయిందన్నారు. కేంద్ర సహకారంతో సీమను సమగ్రాభివ ృద్ధికి చర్యలు చేపట్టనున్నామని ఆయన వివరించారు. అటు పారిశ్రామికంగా, ఇటు వ్యవసాయంగా, ఉద్యాన పరంగా సీమను ముందుకు తీసుకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందుతున్నాయని శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

# నాపై దృశప్రచారం చేయడం తగదు

## వర్ర రవీంద్రనాథ్ రెడ్డి



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** సోషియల్ మీడియాలో తాను వైఎస్ కుటుంబ సభ్యులను దూషించినట్లు నాపై దుష్ప్రచారం చేయడం తగదని వైఎస్సార్ సీపీ సోషియల్ మీడియా యాక్టివిస్టు వర్ర రవీంద్రారెడ్డి తెలిపారు.బుధవారం కడపలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషియల్ మీడియా వేదిక తనపై జరిగిన ప్రచారంపై పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ షర్మిలమ్మ, వైఎస్ విజయమ్మ, వైఎస్సునీతమ్మపై సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై 2024 ఫిబ్రవరిలో తాను పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసిన 48 గంటల్లోపుగానే నిందితుడిని అరెస్టు చేసి జిల్లా ఎస్పీ సమక్షంలో మీడియా సమావేశం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అయితే ఆ నిందితుడిపై ఇంతవరకు ఎటువంటి చార్జిషీటు వేయలేదని, కనీసం పేరును కూడా వెల్లడించలేదన్నారు. ఐటీడీపీకి చెందిన వ్యక్తి నా పేరుపై 18 ఫేక్ అకౌంట్లు చేసి వైఎస్ షర్మిలమ్మ, వైఎస్ విజయమ్మ, వైఎస్ సునీతలపై తాను సోషియల్‌మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టినట్లు దుష్ప్రచారం చేశారన్నారు. ఈ విషయంగా తాను ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలన్నారు. ఈ కేసులో తనకు సంబంధం లేదని స్వయాన జిల్లా ఎస్పీ తెలిపారని, ఇప్పటి వరకు ఈ కేసులో స్థానిక పోలీసులు ఎందుకు ఛార్జ్ షీట్ వేయలేదని ప్రశ్నించారు. తాను ఏరోజు వైఎస్ కుటుంబాన్ని దూషించలేదని, ఆ కుటుంబాన్ని దైవంగా భావిస్తానని తెలిపారు. తాను ఎప్పటికీ వైఎస్సార్‌సీపీ కోసమే పనిచేస్తానని, ఇలాంటి సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వ్యక్తిత్వం తనది కాదన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు నిందితులను పట్టుకుని ప్రజలకు వాస్తవాలు తెలియజేసి అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో జిల్లా ఎస్పీని కలిసి కేసు విచారణ వేగవంతం చేయాలని కోరతానని ఆయన తెలిపారు.

# నూతన కళాశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి. రవీంద్రనాథ్ కి అభినందనలు



కడపక**దిలించే వార్త/ డిసెంబర్ 10 :** కళాశాల విద్య నూతన ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ ని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి రామకృష?, ఎన్.సి.సి అధికారి కెప్టెన్ డాక్టర్ నీలయ్య అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా నీలయ్య గారు మాట్లాడుతూ అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది యొక్క సర్వీస్ సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూగర్భ శాస్త్ర అధ్యాపకులు చెన్న ప్రసాద్, పరీక్షల విభాగం సిబ్బంది వరుణ్ విశ్వనాథ్ నాయక్, రంగస్వామి, శ్రీనివాసులు, శరత్ బాబు పాల్గొన్నారు.

# కౌకొండ గ్రామ సర్పంచ్ బరిలో బీటెక్ విద్యార్థిని మౌనిక



పరకాల **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** కౌకొండ గ్రామ సర్పంచ్ పదవికి బీటెక్ విద్యార్థిని చుక్క మౌనిక నవీన్ పోటీ చేస్తున్నారు. గ్రామంలో డబ్బు, మద్యం రాజకీయాలను అంతం మొందించి నిజమైన అభివృద్ధికి నాంది పలకాలని ఆమె తన సంకల్పం వ్యక్తం చేశారు. 60 ఏళ్లుగా పరిపాలన ఉన్నా కౌకొండ గ్రామంలో రోడ్లు, బస్సు సౌకర్యం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రంథాలయం వంటి సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని మౌనిక విమర్శించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఉంగరం గుర్తు (సీరియల్ నం. 1)పై ఓటు వేసి తనను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆమె అభ్యర్థించారు.

# ఆప్టికల్ షాపులలో కంటికి సంబంధించిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదు

## డాక్టర్ అనురాధ.





ధర్మవరం **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** ధర్మవరం పట్టణంలోని ఆప్టికల్స్ షాపుల యందు కంటి పరీక్షలను ఆప్తాలమిక్ అసిస్టెంట్ మాత్రమే పరీక్షించాలని,శ్రీ సత్యసాయి జిల్లా కంటి వైద్య నిపుణులు డాక్టర్ అనురాధ తెలిపారు. ఈ సందరరేగా పట్టణంలోని ఆప్టికల్స్ షాపుల యజమానులతో, ఆప్తాలమిక్ అసిస్టెంట్లతో ధర్మవరం పట్టణంలోని డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రజలకు కంటి పరీక్షలను నాణ్యతగా చూడాలని, ఇతర వ్యక్తుల చేత కంటి పరీక్షలు చేయరాదని వారు హెచ్చరించడం జరిగింది. గతంలో కొన్ని ఆప్టికల్స్ పై ఫిర్యాదులు అందడం జరిగిందని, ఇందులో భాగంగానే రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు సమక్షంలో కంటి అద్దముల షాపుల యందు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న ఆప్తాలమిక్ అసిస్టెంట్ లతో పలు విషయాలను చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా కంటి షాపులు నిర్వహిస్తున్న అర్హతలను కూడా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. కంటి పరీక్షలను ఆప్తాలమిక్ అసిస్టెంట్ మాత్రమే పరీక్షలు నిర్వహించి కంటి అద్దములు తప్పనిసరిగా రాయాలని తెలపడం జరిగింది అదేవిధంగా కంటి షాపుల వారు "కంటి పరీక్షా కేంద్రం "అని మాత్రమే బోర్డు రాయాలని తెలిపారు. అదేవిధంగా కంటి పరీక్ష కేంద్రాలలో మందులు రోగులకు ఇచ్చిన, లేదా సిఫార్సు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందన్నారు. ఆప్టికల్ షాపుల యందు కంటికి సంబంధించిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదని, స్టాకు ఉంచుకోకూడదని తీవ్రంగా హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ చట్టం ప్రకారం ఆప్టికల్ షాపులు వారు మసలుకోవాలని, అలా కాకుండా విరుద్ధంగా చేసినచో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించడం జరిగిందని తెలిపారు.

## 13న జరగబోయే హిందూ

# సమ్మేళనం విజయంతం చేయండి



వేంపల్లి..**కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** వేంపల్లెలో ఈ నెల 13న అనగా శనివారం జరగబోయే హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందూ బంధువులందరూ ఆహ్వానితులే అని వేంపల్లె హిందూ సమ్మేళన నిర్వహణ సమితి కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన వేంపల్లె పట్టణంలోని మధురెడ్డి కళ్యాణ మండపం ప్రాంగణంలో హిందూ బంధువుల సహకారంతోఈ హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులాలకు అతీతంగా,రాజకీయాలకు అతీతంగా హిందూ బంధువులందరూ ఏకధాటిగా కలిసి మెలసి ఐక్యతగా మెలగాలనే సంకల్పంతో హిందూ సమ్మేళన కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ సనాతన ధర్మాన్ని ప్రసంగించేందుకు కడపకు చెందిన చిన్మయ మిషన్ పీఠాధిపతి తురియానంద స్వామి, శ్రీనివాసమంగాపురంకు చెందిన లలితాపీఠ వ్యవస్థాపక పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ జీ పాల్గొంటారని తెలిపారు.ప్రతి హిందువులో సనాతన ధర్మాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుట కొరకై, హిందువులు కలిసిమెలిసి ఐకమత్యంతో ఉండాలన్న లక్ష్యంతో ఈ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హిందూ సోదరులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**– ఎస్. జే. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు**

**– నార్కోటిక్స్ అడిషనల్ ఎస్పీ కృష? మూర్తి**



కడప/కోఠి **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ మరియు ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని కోఠిలో తెలంగాణా సరస్వత పరిషత్ లో ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణా డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్, నార్కోటిక్స్ అడిషనల్ ఎస్పీ క్రిష? మూర్తి గారు, డీఎస్పీ సైదులు, ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, ప్రోగ్రెసివ్ సైకాలాజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ప్రముఖ సైకాలజిస్ట్ డా. హిప్నో పద్మా కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ కృష? మూర్తి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మత్తుకు యువత బలి కాకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను అడిగే ముందు మన బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తుకు భానిసైనా వారు క్షణికావేశంలో తమ విలువైన జీవితాలు నాశనం చేసుకొని తీరని నష్టాన్ని మిగిల్చి పోతున్నారని అన్నారు. సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ తన కోసం, తన కుటుంబం కోసం కాకుండా సమాజం కోసం, దేశం కోసం ముందుకు వచ్చి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. విజయ్ కుమార్ కు సంబందించిన ఆల్బమ్ పరిశీలించి అభినందనలు తెలిపారు. ప్రముఖ సైకాలాజిస్ట్ డాక్టర్. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత ఎలా నడుచుకోవాలో వారి హక్కులతో పాటు వారి బాధ్యతలు, విధులు గురించి వివరించారు. అమ్మాయిలు, అబ్బాయిల బంగారు భవిష్యత్ కు భాటలు వేయడానికి తల్లిదండ్రులు ఎలాంటి క్రమశిక్షణ నేర్పించాలో వివరించారు. అనంతరం ఎస్. జే. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకుని అందరికీ అభినందనలు తెలిపారు. జాతి, కుల, మత, వర్గ, వర?, రాజకీయ, లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం ప్రతి ఒక్కరూ సమానులే అని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలని డా. కొప్పుల విజయ్ పేర్కొన్నారు. ఎవరికైనా తమ హక్కులకు ఉల్లంఘన జరిగితే చట్టభద్ధంగా, న్యాయబద్ధంగా వారికి రక్షణ కల్పిస్తామని న్యాయవాదులు కొప్పుల విజయ్ కుమార్, కదారి రమేష్ తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన వారిని ప్రోత్సాహిస్తూ డా. ఏ. పి. జే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ డా. హన్మ గౌడ్, నేషనల్ చీఫ్ సెక్రటరీ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు, నేషనల్ బోర్డు డైరెక్టర్ కొప్పుల రవిబాబు, ముఖ్య సలహాదారులు డా. మార్గం విజయ్ పటేల్, షేక్. అమీర్ హుస్సేన్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపల్లి తిరుమల రావు, వర్కింగ్ కమిటీ చైర్మన్ డా. సంపత్ గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, న్యాయవాది బాలేకర్ సుజిత్ కుమార్, మెట్టు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సమాచార హక్కు రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డా. సాప పందరి, డైరెక్టర్ మాలేపు నారాయణ, నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ బోయిని శ్రీధర్, కొప్పుల మనోజ్ కుమార్, అంబడిపూడి మారుతీ శర్మ, మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగా పరిరక్షణకై ఉద్యమిద్దాం.

## ఘనంగా ప్రారంభమైన ఏ. ఐ. యస్. బి రాష్ట్ర మహాసభలు







కడపక**దిలించే వార్త/ డిసెంబర్ 10 :** అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్. బి 3వ రాష్ట్ర మహాసభలు అనంతపురం నగర వేదికగా ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారము ఆర్ట్స్ కళాశాల నుండి లలిత కళావేదిక వరకు భారీ ర్యాలీ చేపట్టి అనంతరం లలిత కళావేదికలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ముఖ్యఅతిథిగా వచ్చిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. వి. సుందర రామ రాజు,అఖిలభారత విద్యార్థి బ్లాక్ జాతీయ కన్వీనర్ జాల. జయవర్ధన్ , ఏ. ఐ. యస్. బి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ప ృద్వి లు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల విద్యార్థి సంఘాల పోరాటాలు స్పూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు విద్యా సంస్థలకు విద్యార్థులకు ప్రభుత్వాలకు మధ్య వారధిలా పనిచేస్తూ నిత్యము విద్యారంగ సమస్యల పట్ల సమస్యల పోరాటాలు నిర్వహించడం హర్షనీయమని వారు కొనియాడారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ సోషలిజం శాంతి అభ్యుదయం అని నినాదాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లేక వచ్చిన తర్వాత విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారం లోకి రాకముందు పాదయాత్రలో విజయం విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, జీవో నెంబర్ 77ను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రద్దు చేస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాల పూర్తి అవుతున్న కూడా జీవో నెంబర్ 77ను రద్దు చేయకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు.రాష్ట్రంలోని ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ పేరుతో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను డాక్టర్ కావాలన్నా ఆశయాలకు తూట్లు పొడుస్తుందని వారు వాపోయారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నారని, దేశంలో కార్పొరేటీకరణ కాషాయకరణ ప్రైవేటీకరణ ముందుకు సాగుతున్నాయని, ప్రభుత్వ యూనివర్సిటీలను ప్రైవేటుపరం చేస్తూ నరేంద్ర మోడీ సర్కార్ కుట్ర చేస్తుందని వారు వాపోయారు. కూటమి సర్కార్ డిగ్రీ విద్యార్థులకు విడుదల చేయాల్సిన 6,400 కోట్ల నిధులను విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వంవిద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని వారు వాపోయారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చినట్లు హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించి విద్యార్థుల హక్కులను సాధించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి రాష్ట్ర నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్, పోతులయ్య,చంద్రశేఖర్ రెడ్డి, టియుసిసి రాష్ట్ర నాయకులు రామచంద్ర, విజయ్, అనిల్, మహేష్ అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పెట్టే మెనులో నాణ్యతను పాటించాలి

## జనసేన సమన్వయ కర్త డాక్టర్ హరీష్



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** సాంఘిక సంక్షేమ వసతి గ ృహాల్లో విద్యార్థులు పెట్టే మెనులో నాణ్యతను పాటించాలని లేకపోతే ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి అధికారులపై చర్యలు తీసుకొంటామని పులివెందుల జనసేనా సమన్వయ కర్త డాక్టర్ హరీష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కడప రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గ ృహన్ని పులివెందుల జనసేనా సమన్వయ కర్త డాక్టర్ హరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. అలాగే విద్యా బోధన, సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది ఉండదని చెప్పారు. ప్రభుత్వం అందించే పుస్తకాలు, నిత్యవసర వస్తువులు పక్కదారి పట్టకుండా చూడాలని హాస్టల్ వార్డెన్ మాణిక్యారావుకు కోరారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తే విద్యాపై శ్రద్ధ చూపడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ వసతి గ ృహాల్లో చదువుకొనే విద్యార్థులు ఉన్నత అధికారులుగా కావాలనే లక్ష్యంపై ద ృష్టి పెట్టాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు క్రీడాల్లో రాణించేందుకు క్రీడా సామాగ్రి కూడ అందించినట్లు చెప్పారు. కాబట్టి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడ ప్రతిభ చాటాలని కోరారు. అనంతరం హాస్టల్ వార్డెన్ మాణిక్యారావుకు జనసేన నేతలు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లి, ఇడుపులపాయి జయచంద్ర, యూత్ లీడర్ దేవా, శ్యాం, నాగేంద్ర పాల్గొన్నారు.

# తల్లిదండ్రులపై నిర్లక్ష్య ధోరణి విడనాడ



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** నేటి సమాజంలో తల్లిదండ్రులపై యువత నిర్లక్ష్యంగా ఉండి వారిని వదలి వేయడం జరుగుతున్నదని కాబట్టి నిర్లక్ష్య ధోరణి విడనాడలని పశువర్ధక శాఖ ఎడి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీనివాస పాఠశాలలో గంగ రూరల్ ఎన్విరాన్మెంట్ స్వఛరేధ్ర సంస్థ ఆధ్వర్యంలో నేటి తరం యువతలో స్ఫూర్తి అనే దానిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వం అనేది ఉండాలని కోరారు. తల్లిదండ్రులను నిర్లక్ష్య ధోరణిలో యువత చూడరాదని చెప్పారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం విద్య పట్ల శ్రద్ధ వహించి ఉద్యోగాన్ని సంపాదించి సమాజ సేవకు నడుము బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగ రూరల్ ఎన్విరాన్మెంట్ సంస్థ అధ్యక్షుడు శివ కృష?, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, శ్రీనివాస పాఠశాల కరస్పాండెంట్ కేశవులు, అకడమిక్ కో ఆర్డినేటర్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ - సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

## పులివెందుల అర్బన్ సీఐ సీతారామరెడ్డి





పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** పులివెందులలోని మహాత్మా జ్యోతిబాపూలే గర్ల్స్ స్కూల్ నందు కొత్త చట్టాల మీద మరియు ర్యాగింగ్ గురించి సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు పులివెందుల అర్బన్ సీఐ సీతారామరెడ్డి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్, ర్యాగింగ్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, భవిష్యత్తుకు దిశానిర్దేశం వంటి అంశాలపై ఆయన ప్రసంగించారు. సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని, అనుమానాస్పద కాల్స్, సందేశాలకు స్పందించరాదని, బెదిరింపులకు భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రానికి అన్ని వేళాలా సహకరిస్తాం



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** వేంపల్లెలోని దివ్యాంగులకు విద్యను అందిస్తున్న భవిత కేంద్రానికి ఎలాంటి సహకరం కావాలన్నా సహకరిస్తామని దాతలు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందరరేగా బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఆటల పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి క్రీడా లకు ఎంపికైనా వెంకట తేజా వీరేంద్రకు ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి రూ 2వేలు బహుమతిగా అందజేశారు. భవిత కేంద్రానికి సహయ సహకారాలు అందించేందుకు ముందు ఉంటామని శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. అలాగే భవిత కేంద్రానికి రూ 10 వేలు విరాళం అందజేశారు. జిల్లా స్థాయిలో వేంపల్లె భవిత కేంద్రానికి మంచి గుర్తింపు ఉందని ఎంఇఓ వెంకటరామిరెడ్డి చెప్పారు. దివ్యాంగులను విద్యాతో పాటు క్రీడాల్లో రాణించేందుకు ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అని చెప్పారు. అనంతరం క్రీడాల్లో ప్రతిభ చూపిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే విద్యార్థులతో కేక్ ను కట్ చేయించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ-2 స్టాలిన్ ఐజాక్, ఫిజియోథెరపిస్ట్ యోగేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అద్యాపకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, మల్లేశ్వరి, భవిత ఐఇఆర్టీలు యశోధ, సుజాత, మైయిన్ పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరి,చంద్ర కళ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోనెల శరత్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## చల్లా ధర్మారెడ్డి



పరకాల**కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** నడికూడ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గోనెల శరత్ బ్యాట్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నడికూడ గ్రామంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందరరేగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సాధ్యం కానీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని అన్నారు.ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమయ్యాయని నిలదీయాలన్నారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రెండు లక్షల విరాళం అందించిన గురుస్వాములు...



కనేకల్లు న్యూస్ **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** కనేకల్ మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు రెండు లక్షల రూపాయలను చిక్కన్న నాగప్ప గురుస్వాములు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందరరేగా ఆలయ అధ్యక్షులు నాగభూషణ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు అన్నదాన సత్రం కొరకు దాదాపు 15 చదరాలతో 25 లక్షలతో నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టేందుకు నిర?యించామన్నారు.సహాయార్థం చిక్కన్న గురుస్వామి లక్ష రూపాయలు నాగప్ప గురుస్వామి లక్ష రూపాయలు అందించారన్నారు. దాతలు ముందుకు వచ్చి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి ట్రెజరర్ సుధాకర్ సాయి చరణ్ మణికంఠ గోపాల్ స్వామి లింగరాజు మణికంఠ వినయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఐనవోలును ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా
### బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం రఘువంశీ



హనుమకొండ**కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండల గ్రామ పంచాయతీ సర్పంచ్ బరిలో నిలిచిన బిఆరెస్ బలపరిచిన అభ్యర్థి చదువుకున్న అభ్యర్థి, గ్రామ సమస్యలు తెలిసిన తనను కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను,ఓటర్లను గడ్డం రఘువంశీ కోరారు.ఈ సందరరేగా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉన్నత చదువులు ఉస్మానియా యూనివర్సిటీలో చదివి తెలంగాణ పోరాటంలో జేఏసీ ఏర్పాటు చేసి తెలంగాణ కోసం కృషి చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధియే ప్రధాన ఎజెండాతో దృఢ సంకల్పంతో పోటీలో నిలిచానని తెలిపారు. మీ ఊరి బిడ్డగా వస్తున్నానని, మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని,మీ సమస్యలే నా కుటుంబ సమస్యగా భావిస్తానని, ఐనవోలు గ్రామ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యమని అందుకే తన కత్తెర గుర్తుపై మీ ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఐనవోలు గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గెలిచిన తర్వాత ఐనవోలు గ్రామంలోని సమస్యలైన భూకబ్జా దారులకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తా, గ్రామంలో గంజాయిని రూపుమాపుతా మని, గ్రామాన్ని ఎడ్యుకేషన్ హబ్, స్పోర్ట్స్ అకాడమీగా, త్రాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీ సమస్యలను మెరుగు పరుస్తామని, గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరించి ఐనవోలును ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ సందరరేగా నాకు సహాయ సహకారాలు అందించిన జిల్లా నాయకులు, ఇంచార్జిలు పోలేపాక రాంమూర్తి, పులి రజనీకాంత్, జోరీక రమేష్, బుద్దే వెంకన్న, బరిగెల శివ, మండల, గ్రామ నాయకులకు, ప్రజలకు ఓటర్లకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తేనే గ్రామాభివృద్ధి
### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



పరకాల**కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. బుధవారం కామరెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిర్ర అనిత రాజయ్య తరపున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి చిర్ర అనితను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. గ్రామాలు పలు రంగాలలో పురోగతి సాధించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే శక్తివంతమైన ప్రత్యామ్నాయం అని పేర్కొన్నారు. ప్రజాపాలనను లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషి చేస్తున్నారని, వారు బలపరిచిన అభ్యర్థులను ఒకతాటి మీద నిలబెట్టి గెలిపించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు వచ్చిన చిర్ర అనితను "మీ ఇంటి ఆడబిడ్డ"గా భావించి విజయం అందించాలని బిక్షపతి కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ గ్రామ ప్రచార ఇంచార్జ్ బండి శ్రీధర్, నేతలు మెరుగు శ్రీశైలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి
## ప్రమాదాల నుంచి ప్రాణాలు కాపాడుకోండి
### హెల్మెట్ల వాడకంపై గీతాంజలి విద్యార్థులు అవగాహన ర్యాలీ.






తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్లు ధరించడం వల్ల ప్రమాదాలు సంభవిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ చిన్నబాబు అన్నారు. బుధవారం ఆర్ సి పురం ప్రధాన కూడలి వద్ద గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వాహన చోదకులు హెల్మెట్స్ ధరించాలని వినూతన అవగాహన ర్యాలీ నిర్వహించారు. గీతాంజలి పాఠశాల లోని విద్యార్థులు హెల్మెట్లు ధరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించి పాఠశాల నుండి ఆర్ సి పురం వరకు ర్యాలీ చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపల్ మాధవి హెల్మెట్లు ధరించడం వల్ల ఉపయోగాలను వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఎస్సై భక్తవత్సలం మాట్లాడుతూ 15వ తారీకు నుండి హెల్మెట్ ధరించని వాహనాలకు పెట్రోల్ బంకు యజమానులు పెట్రోలు నింపరని పేర్కొన్నారు. నో హెల్మెట్.... నో పెట్రోల్ అని నినాదంతోని ఫ్లెక్సీలను పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ నిర్వహించే వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే భారీ జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహన చోదకులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, వాహనాల రికార్డులను కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆర్ సి పురం ప్రధాన కూడలి వద్ద గీతాంజలి పాఠశాల విద్యార్థులు హెల్మెట్లు ధరించి వినూత్నంగా మానవహారంగా నిలబడి నినాదాలు చేస్తూ వాహన చోదకుల మనసు కలిగేలా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వరయ్య, వెంకటేష్, సి రాజశేఖర్, ఓబుల్ రెడ్డి, ధనంజయులు, మహేష్, రాజేష్, స్థానిక యువత, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వాహన చోటుకులు పాల్గొన్నారు.

**ఫోటో రైట్ అప్**

1. గీతాంజలి విద్యార్థులచే హెల్మెట్ వాడకంపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమం.

## గ్యాస్ బిల్ అమౌంటు కన్నా ఎక్కువగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య



తిరుపతి కార్పొరేషన్ **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** తిరుపతిలో డిసెంబర్ 10 గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేసే గ్యాస్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య గ్యాస్ డీలర్లను హెచ్చరించారు బుధవారం జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ



కార్యాలయంలో జిల్లాలోని గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐ వి ఆర్ ఎస్ పాజిటివ్ ప్రిస్క్రిప్షన్ సర్వే మీద మన జిల్లాలో 28 గ్యాస్ డీలర్ల పై ఎక్కువ పాజిటివ్ కాల్స్ వచ్చాయని అన్నారు. గ్యాస్ డీలర్లకు సంబంధించిన గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ చేసినప్పుడు గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేయుచున్నారని ఐవిఆర్ఎస్ రిపోర్ట్స్ లో పాజిటివ్గా వచ్చాయని, కావున మీ గ్యాస్ డెలివరీ బాయ్స్ కి నియమ నిబంధనలను పాటించేలా చూడాలన్నారు ఇలాంటివి జిల్లాలో మరల పునరావృతం అయితే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు

# కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం.. చేతల ప్రభుత్వం కాదు

### ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం
### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల**కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేసే కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 18 నెలల్లో రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరిగిందని, రాష్ట్రంలో అన్నదాతల గోడు పట్టించుకునే వారే కరువయ్యారని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ



వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. పులివెందుల నియోజకవర్గం లో మెడికల్ కాలేజీకులకు వ్యతిరేకంగా 90 వేల పైచిలుకు సంతకాలు ప్రజలు స్వఛరేదంగా చేశారన్నారు. ఆ పుస్తకాలను బుధవారం కడపకు చేర్చడం జరిగిందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగిందన్నారు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకులకు తగులుతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

### రెవెన్యూ భూసమస్యలు మరియు రీ సర్వే అంశాలపై సమీక్షా జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్






తిరుపతి కలెక్టరేట్ **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** తిరుపతి డిసెంబర్ 10 జిల్లాలోని డివిజనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ,జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్. వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని. డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు ల్యాండ్ అండ్ సర్వేయర్లతో రెవెన్యూ అంశాలు భూసమస్యలపై సంబంధిత అధికారులతో పి ఎమ్ ఎ వై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్యేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ – వెబ్ ల్యాండ్, మ్యూటేషన్ ఐ వి ఆర్ ఎస్, ఎలక్షన్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిస్కార వేదికకు వచ్చు అర్జీలు అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలు, పి ఎమ్ ఎ వై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్యేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ – వెబ్ ల్యాండ్ లపై వస్తున్నాయన్నారు. అర్జీలను నిర?యించిన కాలంలోపల డివిజన్ స్థాయిలో పరిస్కారం అయ్యే సమస్యలను డివిజనల్ అధికారులు, మండల స్థాయిలో తహసీల్దార్లు పరిష్కారం చూపాలన్నారు. అలాగే అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలపై కోర్టు కేసులు నమోదు అవుతున్నాయని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను కోరి అర్జీలను సమర్పించువారికి సకాలంలో కుల ధ్రువీకరణ పత్రాలను అందేలా చూడాలన్నారు రెవిన్యూ, భూసమస్యలు, ఇతరత్రా పనులపై కార్యాలయాలకు వచ్చు ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు వారి సమస్యలను సవదానంగా వింటూ సమస్యలను గడువులోగా పరిస్కారం చేస్తామనే భరోసా కల్పించాలన్నారు. అప్పుడే వారికి మనపై ప్రభుత్వం పై నమ్మకం కలుగుతుందన్నారు. డివిజనల్, మండల స్థాయిలో సంబంధిత అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని అలాగే తహసీల్దార్లు సర్వేయర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి,రోజ్ మాండ్, తిరుపతి శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు సర్వేయర్లు, కలెక్టరేట్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మాస్టర్ ప్లాన్ రోడ్డు కు భూములు పరిశీలించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి భవిష్యత్తు అవసరాలు మరియు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి నగర చుట్టు ప్రక్కల ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రోడ్డు కు భూముల సర్వే నిర్వహించారు ప్రస్తుతం తిరుపతికి విచ్చేస్తున్న వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి మాస్టర్ ప్లాన్ నిర్మించడం కోసం తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తుడా సిబ్బందితో కలిసి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తుడా పరిధిలోని తిరుపతి రూరల్ చంద్రగిరి,ఆర్ సి పురం రేణిగుంట, వడమాలపేట మండలాలను కలుపుతూ మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి తుడా సిబ్బందితో కలసి సర్వే చేస్తున్నారు ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ,ఈ ఈ,యస్ ఈ ప్లానింగ్ అధికారి,తుడా అధికారులు పాల్గొన్నారు

## జాతీయ హస్తకళాకారుల వారోత్సవాలు పురస్కరించుకొని చాముండేశ్వరి కళ్యాణమండపంనందు



శ్రీకాళహస్తి **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** శ్రీకాళహస్తీశ్వర స్మార్ట్ క్లస్టర్ డెవలప్మెంట్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేనేత మరియు జౌళిశాఖ కమిషనర్ జి.రేఖారాణి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని కలంకారి కళాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏవిధంగా ఆర్థిక స్వాలంబత్త చేకూరుస్తుందో ఈ అవగాహన కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ సందరరేగా శ్రీకాళహస్తిలో తయారుచేసిన అనేక కలంకారి వస్త్రాలను ముఖ్య అతిథులు పరిశీలించి మరింత నాణ్యతతో కూడిన కలంకారి వస్తువులను తయారుచేసి దేశీయ మార్కెట్లో కలంకారి వస్తువులు కొనుగోలు చేయడానికి అనువుతుందని తెలియజేశారు. సందరరేగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ. కలంకారి కళాకారులు చీరలకే పరిమితం కాకుండా, కొత్త కొత్త రకాలైన వస్తువులను కుడతాస్, హ్యాండ్ బ్యాగ్స్ పంచులు కర్టెన్లు, లాంటి వస్త్రాలను, ఆధునికమైన రంగులతో కళ్ళకు కనివిందు చేసే కలంకారి వస్త్రాలను తయారు చేస్తే వాటికి దేశీయ మార్కెట్లో ప్రాముఖ్యత పెరిగి కళాకారులకు ఆర్థిక స్వలంబతత చేకూర్తోందని తెలియజేశారు . దేశంలోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన డిజైనర్ అర్చన జాజు కలంకారి వస్త్రాలను ఏ విధంగా మరింత నైపుణ్యంతో తయారు చేయాలో 15 రోజులు పాటు శ్రీకాళహస్తిలో కలంకారి కళాకారులకు ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటుచేసి, శిక్షణ ఇస్తారని, ఈశిక్షణ తరగతుల్లో కలంకారి కళాకారులు పాల్గొని కలంకారి కలను మరింత కళాత్మకంగా రూపొందించే విధంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహింపబడతాయని తెలియజేశారు ,ఈ శిక్షణ తరగతులు గాను కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఈసహాయం ద్వారా కలంకారి కళాకారు మరింత అభివృద్ధి పరిచే విధంగా కేంద్రం కలంకారి కళాకారులకు సహాయపడుతుందని తెలియజేశారు. కలంకారి కలను మరింత అభివృద్ధి పరిచేందుకు శ్రీకాళహస్తి పట్టణంలో ఒక ఎకరా భూమిని కలంకారి వస్త్రా ప్రదర్శనకు కేటాయిస్తే, కేంద్ర ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసి ఇక్కడ వినూత్న పరికరాలతో స్టాల్స్ ను ఏర్పాటు చేస్తుందని, కాబట్టి ఏపీసీఎం చంద్రబాబు నాయుడు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కలంకారి కలను అభివృద్ధిపరిచేందుకు ఒక ఎకరా స్థలాన్ని కేటా వచ్చేస్తుందిగా చేనేత మరియు జౌళిశాఖ కమిషనర్ రేఖా రాణి కోరారు.ఈనెల 13వ తేదీన శ్రీకాళహస్తిలోబీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రిగా సంజీవరెడ్డిగారిసవిత శ్రీకాళహస్తికి వస్తున్నారని, ఆరోజున కోటి రూపాయల విలువైన చేనేత పరికరాలను చేనేత కార్మికులకు అందజేస్తామని ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి సందరరేగా తెలియజేశారు

## తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ. 2.50 కోట్ల మంజూరు...
### ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఛైర్మన్ మహేష్ యాదవ్.



తిరుపతి **కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** తిరుపతి, డిసెంబర్ 10 : శ్రీ వెంకటేశ్వర స్వామి స్వయాన సోదరి అయిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి స్వయాన సోదరి అయిన శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 2.50 కోట్ల నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసినందుకు గాను బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళగిరిలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తో కలసి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో గంగమ్మ ఆలయ దర్శనానికి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఛైర్మన్ మహేష్ యాదవ్ ఆహ్వానించారు. అనంతరం జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలసి నిధుల మంజూరుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఆలయ అభివృద్ధికి రెండున్నర కోటి మంజూరు...

శ్రీ తాతయ్యగుంట ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులను బుధవారం మంజూరు చేశారు. ఆ నిధులతో ఆలయంలో భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అవసరమైన పనులను చేపట్టనున్నారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయం యొక్క ఉత్తరము తూర్పు పశ్చిమ వైపులా మిగిలిన ప్రాకార గోడ నిర్మాణం పనులు చేపట్టడం, ఉత్తరము తూర్పు పశ్చిమ వైపుల ముఖం మండపంపై అలంకార సాలహారము నిర్మాణము చేపట్టడం వంటి పనులతో పాటు మిగిలిన పనులన్నీ కూడా త్వరితగట్టిన చేపట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతోనే టీటీడీ నిధులు మంజూరు చేయించుకోవడంలో ఛైర్మన్ మహేష్ యాదవ్ సఫలీకృతులయ్యారు. నైనార్ మహేష్ యాదవ్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఆలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. భవిష్యత్తులో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలందించేందుకు ఆలయాన్ని మరింత విస్తరణ చేపట్టేందుకు అవసరమైన స్థలాన్ని కూడా దాతల సహకారంతో కొనుగోలు చేయడంలో విశేషంగా కృషి చేశారు. ఆలయ అభివృద్ధి ధ్యేయంగా ఛైర్మన్ మహేష్ యాదవ్ తో పాటు పాలకవర్గం శక్తివంతన లేకుండా కృషి చేస్తోంది.

### త్వరలో గంగమ్మ ఆలయ దర్శనానికి ముఖ్యమంత్రి చంద్రబాబు...

సంక్రాంతి పండుగకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం మైన రంగంపేటకు రానున్నారు. ఆ సమయంలో శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దర్శనానికి వచ్చే అవకాశం ఉందని ఛైర్మన్ తెలిపారు

## క్యాన్సర్ తో పోరాడుతున్న బాలునికి అండగా నారా లోకేష్
### ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో రూ.12లక్షలు ఎల్.ఓ.సీ ద్వారా సాయం
### ఎమ్మెల్యే, మంత్రి లోకేష్ కి ధన్యవాదాలు తెలిపిన బాలుని కుటుంబం



అనంతపురం,**కదిలించే వార్త/ డిసెంబర్ 10 :** 12ఏళ్ల వయసులోనే ప్రాణంతకమైన బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న బాలునికి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ కు చెందిన 12 ఏళ్ల చిన్నికృష? ఉదయ్ పవన్ కుమార్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. బెంగుళూరులోని శ్రీ శంకర క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బాలుడికి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్, కీమోథెరపీ కోసం లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. తమకు సాయం అందించాలంటూ గత నెలలో మంత్రి నారా లోకేష్ ని అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో కుటుంబసభ్యులు కలిశారు. బాలుని గురించి తెలుసుకోవాలని మంత్రి లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటి కి సూచించారు. వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకుని బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. బాలునికి ఎలాగైనా సాయం అందించాలన్న ఉద్దేశ్యంతో రూ.12లక్షలు సాయం అందించేందుకు ప్రయత్నాలు చేశారు. విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన కూడా మానవత్వంతో స్పందించారు. సీఎంఆర్ఎఫ్ పరిధిలో చికిత్సలకు ముందే ఎల్.ఓ.సి ద్వారా రూ.12 లక్షలు సాయం అందజేశారు. దీనిపై చిన్నారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డ కోసం ఇంత సాయం చేస్తున్న మిమ్మల్ని ఎప్పటికీ మరువలేమన్నారు. బాలుడు క్యాన్సర్ నుంచి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు..



## నవజాత శిశువులకు విటమిన్ 'కె' ఎందుకు ఇంపార్టెంట్ అంటే..?




నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా పుట్టిన వెంటనే వైద్యులు తప్పనిసరిగా ఇచ్చే కీలకమైన ఇంజెక్షన్లలో 'విటమిన్ కె షాట్' ఒకటి. ఈ ఒక్క ఇంజెక్షన్ శిశువులను ప్రాణాంతక రక్తస్రావ సమస్యల నుంచి కాపాడుతుంది. అయినప్పటికీ, ఇటీవలి కాలంలో కొంతమంది తల్లిదండ్రులు ఈ ముఖ్యమైన ఇంజెక్షన్‌ను తమ బిడ్డలకు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఇది కూడా చదవండి..కిడ్నీలు పనిచేయడం లేదని ఎలా తెలుసుకోవాలి..? ఇది కూడా చదవండి.. క్షయవ్యాధి ఏయే అవయవాలపై ప్రభావం చూపుతుంది..? ఇది కూడా చదవండి.. ఫ్యాటీ లివర్ ఏ ఏ అవయవాలపై ప్రభావం చూపుతుంది..? విటమిన్ 'కె' ఇంజెక్షన్ తిరస్కరణ వెనుక ఉన్న కారణాలు ఏమిటి..?టమిన్ కె ఇంజెక్షన్ తీసుకోకపోతే శిశువులకు ఎదురయ్యే ముప్పు ఎంత? వైద్య నిపుణులు దీనిపై ఏమని హెచ్చరిస్తున్నారు..? అనేవి ఇప్పుడు తెలుసుకుందాం.. విటమిన్ "కె" షాట్ ఎందుకు అవసరం..? నవజాత శిశువుల శరీరంలో రక్తం గడ్డకట్టడానికి అవసరమైన విటమిన్ కె స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయి. తల్లి నుంచి శిశువుకు గరరేలో ఉన్నప్పుడు విటమిన్ కె తక్కువ మొత్తంలో చేరుతుంది.విటమిన్ కె ను సహజంగా ఉత్పత్తి చేసే పేగులోని మంచి బ్యాక్టీరియా పసికందులలో పూర్తిగా అభివృద్ధి చెంది ఉండదు. తల్లిపాలు తాగే శిశువుల్లో పాల ద్వారా అందే విటమిన్ కె పరిమాణం రక్షణకు సరిఏదు.ఁవిటమిన్ కె లోపం కారణంగా 'విటమిన్ కె లోపం రక్తస్రావం' అనే తీవ్రమైన సమస్య వస్తుంది. ఈ రక్తస్రావం శరీరం లోపల, ముఖ్యంగా మెదడులో కూడా జరగవచ్చు. ఇది మెదడు దెబ్బతినడానికి లేదా మరణానికి కూడా దారి తీయవచ్చు. ఈ ఇంజెక్షన్ ఒకే ఒక్క డోస్‌తో ఆరు నెలల వరకు సంపూర? రక్షణ కల్పిస్తుంది. తల్లిదండ్రులు ఎందుకు 'వద్దు' అంటున్నారు అంటే..? వైద్య నిపుణులు విటమిన్ "కె" షాట్‌ను తప్పనిసరిగా సిఫార్సు చేస్తున్నప్పటికీ, కొన్ని అపోహలు, పాత పరిశోధనల కారణంగా తల్లిదండ్రులు దీనిని తిరస్కరిస్తున్నారు. క్యాన్సర్ ఆందోళన 1990ల ప్రారంభంలో నిర్వహించిన ఒక చిన్న అధ్యయనం విటమిన్ కె ఇంజెక్షన్‌కు, శిశువులలో వచ్చే కొన్ని రకాల క్యాన్సర్‌కు మధ్య సంబంధం ఉండవచ్చని సూచించింది. అయితే, తరువాత జరిగిన అనేక లోతైన అధ్యయనాలు ఈ వాదనను పూర్తిగా తప్పని నిరూపించాయి. విటమిన్ కె ఇంజెక్షన్ సురక్షితమని వైద్య ప్రపంచం ఏకాభిప్రాయానికి వచ్చింది. ఇంజెక్షన్‌లో ఉండే ప్రిజర్వేటివ్స్ లేదా ఇతర రసాయనాలపై కొందరు తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయి. అయితే, చాలా ఆసుపత్రులు ఇప్పుడు ప్రిజర్వేటివ్స్ లేని విటమిన్ కె ను ఉపయోగిస్తున్నాయి. ఇంజక్షన్ పెయిఽ పసికందుకు నొప్పి కలుగుతుందనే ఉద్దేశంతో, లేదా తమ బిడ్డకు ఏ ఇంజెక్షన్ ఇవ్వకూడదనే 'సహజ ప్రసవ' ( ఆలోచనల కారణంగా కూడా కొందరు తల్లిదండ్రులు దీన్ని తిరస్కరిస్తున్నారు. నోటి ద్వారా డ్రాప్స్ . ఇంజెక్షన్‌కు బదులుగా నోటి ద్వారా విటమిన్ "కె" డ్రాప్స్‌ను ఇవ్వాలని కొందరు కోరుకుంటారు. కానీ, నోటి ద్వారా ఇచ్చిన విటమిన్ కె ను శరీరం సరిగా గ్రహించలేదు. పూర్తి రక్షణ కోసం అనేక డోస్‌లు అవసరం, అది కూడా ఇంజెక్షన్ అంత ప్రభావవంతంగా ఉండదు. "నవజాత శిశువుకు విటమిన్ "కె"షాట్ ఇవ్వడం అనేది ఒక చిన్నపాటి అసౌకర్యం మాత్రమే. కానీ, దానిని తిరస్కరించడం వల్ల కలిగే మెదడు రక్తస్రావం, ప్రాణాపాయం చాలా తీవ్రమైనవి. తల్లిదండ్రులు పాత అపోహలను నమ్మకుండా, ఆధునిక శాస్త్ర ఆధారిత వైద్య సలహాలను పాటించాలి," అని పీడియాట్రిషియన్లు నొక్కి చెబుతున్నారు.ఇది కూడా చదవండి.. టీ లో ఎన్నిరకాల వెరైటీలున్నాయో తెలుసా..? ఇది కూడా చదవండి..ఆరోగ్యప్రయోజనాలు పొందాలంటే సలాడ్ ను ఏ టైమ్ లో తినాలి..?ఇది కూడా చదవండి..మంచి కొలెస్ట్రాల్ ను పెంచే దానిమ్మ.. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర?యాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

## క్యాల్షియం మాత్రలతో కిడ్నీలో రాళ్లు వస్తాయా? - నిపుణులు ఏమంటున్నారంటే!

-ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే తగినంత క్యాల్షియం తప్పనిసరి -

మరి క్యాల్షియం ట్యాబ్లెట్లు వాడితో కిడ్నీలో రాళ్లు వస్తాయనేది నిజమేనా?



ఎముకల నిర్మాణానికి, కండరాలను చురుగ్గా ఉంచడంలో, నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో క్యాల్షియం పాత్ర అపారమైనది. అందుకే రోజుకు తగిన మొత్తంలో క్యాల్షియం తీసుకోవాలని సూచిస్తుంటారు నిపుణులు. అయితే శరీరానికి అవసరమయ్యే క్యాల్షియంను ఆహారం రూపంలో పొందలేని వారు సప్లిమెంట్స్? వాడుతుంటారు. అయితే ఈ క్రమంలోనే ఈ మాత్రలు వాడటం వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయనే భయంతో కొద్దిమంది వాటిని దూరం పెడుతుంటారు. అసలు ఇది నిజమేనా? కిడ్నీల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి? దీనిపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం. కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి : రక్తంలోని మలినాలను వడగట్టడంలోనూ, శరీరంలోని ఆమ్ల, క్షార స్థాయిని నియంత్రించడంలోనూ కిడ్నీలది కీలక పాత్ర. అయితే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడానికి అనేక కారణాలు ఉన్నాయని.. మరీ ముఖ్యంగా నీళ్లు తక్కువగా తాగుతున్నప్పుడు, మాంసాహారం అధికంగా తింటున్నప్పుడు, స్టెరాయిడ్?లను ఎక్కువ మోతాదులో తీసుకున్నప్పుడు ఈ సమస్య ఎక్కువవుతుందని చెబుతున్నారు. అలాగే శరీరంలో విటమిన్ బి6, సి లోపం ఉన్నప్పుడు, విటమిన్ డి అధికంగా ఉన్నప్పుడు, మద్యం ఎక్కువగా తాగే అలవాటు ఉన్నప్పుడు కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా, వ్యాయామం చేయకపోయినా, ఒబెసిటీ ఉన్నా, డయాబెటిస్?తో బాధపడుతున్నవారికీ కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని అంటున్నారు. డయాలసిస్ చేయించుకుంటున్నారా? - ఏవి తినాలో? ఏవి తినకూడదో తెలుసా! అపోహ మాత్రమే : క్యాల్షియం మాత్రలు వేసుకుంటే కిడ్నీ రాళ్లు ఏర్పడతాయని కొందరు భావిస్తుంటారు. అయితే ఇది కేవలం అపోహే అంటున్నారు సీనియర్ యూరాలజిస్ట్ డా. కె. సుబ్రహ్మణ్యం. అవసరమైనప్పుడు క్యాల్షియం మాత్రలు వేసుకోవటం తప్పనిసరని చెబుతున్నారు. లేకపోతే ఎముకలు బలహీనమై తేలికగా విరిగే ప్రమాదముంటుందని హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఎముక క్షీణించినప్పుడు (ఆస్టియోపీనియా), ఎముక గుల్లబారినప్పుడు (ఆస్టియోపోరోసిస్), ఎముక శస్త్రచికిత్సల వంటి సందరాల్లో నిపుణులు క్యాల్షియం మాత్రలు సూచిస్తుంటారు. ముఖ్యంగా వృద్ధులు, నెలసరి నిలిచిన మహిళల్లో ఎముకలు బలంగా ఉండటానికివి అత్యవసరమని పేర్కొంటున్నారు. అయితే కొందరు వీటితో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని వేసుకోవటం మానేస్తున్నారని తెలియజేస్తున్నారు. కిడ్నీ రాళ్లు చాలా వరకూ క్యాల్షియంతో కూడుకున్నవి కావటం వల్ల ఈ అపోహకు గురవుతుంటారని.. నిజానికి క్యాల్షియం మాత్రలతో కిడ్నీలో రాళ్లేమీ ఏర్పడవంటున్నారు. "మందుల్లోని క్యాల్షియం రక్తంలో కలిసి ఎముకల్లోకి చేరుతుంది. కొంత మూత్రం ద్వారా బయటకు పోతుంది. ఇది ఎలాంటి ఇబ్బంది కలిగించదు. అయితే, ఇప్పటికే కిడ్నీ రాళ్లు ఏర్పడే అవకాశం ఉన్నవారు మాత్రం కాస్త జాగ్రత్తగా ఉండాలి. వీరికి మూత్రంలోకి చేరుకున్న క్యాల్షియం, మూత్రపిండాల్లో పోగుపడి రాళ్లు ఏర్పడే అవకాశం పెరగొచ్చు. ఇలాంటి వారు మందుల కన్నా పాలు, పెరుగు, చీజ్, రాగుల లాంటి ఆహార పదార్థాల ద్వారా క్యాల్షియం లభించేలా చూసుకోవటం మంచిది"- డా.కె. సుబ్రహ్మణ్యం, సీనియర్ యూరాలజిస్ట్ నీరు ఎక్కువగా : ఒకవేళ క్యాల్షియం మందులు తప్పనిసరిగా వేసుకోవాల్సి వస్తే కాస్త ఎక్కువగా నీరు తాగాలంటున్నారు. అలాగే, విటమిన్ డి తగినంత లభించేలా చూసుకోవాలని పేర్కొంటున్నారు. ఇది శరీరం క్యాల్షియాన్ని సంగ్రహించుకోవటానికి తోడ్పడుతుందని పేర్కొంటున్నారు. దీంతో మూత్రంలో క్యాల్షియం పోగుపడకుండా చూసుకోవచ్చని తెలియజేస్తున్నారు. రాళ్లు ఏర్పడే స్వభావం లేనివారికైతే మాత్రలతో ఎలాంటి ఇబ్బందీ ఉండదని చెబుతున్నారు. కాకపోతే భోజనం చేసిన వెంటనే లేదా భోజనంతో పాటు క్యాల్షియం మాత్రలు వేసుకోవటం, కాస్త ఎక్కువ నీరు తాగటం మంచిదని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ,

## అతి నిద్రతో గుండె జబ్బులు.. ఇంకా ఆ సమస్యలు కూడా!!



ఆహారం తినడం ఆరోగ్యానికి అవసరం. కానీ అతిగా తినడం అనారోగ్యానికి దారితీస్తుంది. ఆలోచనలు మానవ సహజం. కానీ.. అతి ఆలోచనలు మానసిక ఒత్తిడికి గురిచేస్తాయి. ఇది కేవలం కొన్ని విషయాలకే వర్తించే విషయం మాత్రమే కాదు. పరిమితికి మించిన పనులేవైనా దాదాపు ప్రతికూల ఫలితాలనే ఇస్తుంటాయని నిపుణులు చెబుతుంటారు. సరిగ్గా నిద్ర విషయంలోనూ అదే జరుగుతుందని 'సైన్స్ డైరెక్టర్'లో పబ్లిషైన అధ్యయన వివరాలు పేర్కొంటున్నాయి. నిద్రలేమి మాదిరిగానే.. అతి నిద్ర కూడా ఆరోగ్యానికి హానికరమని ఇది హృదయ సంబంధ వ్యాధులకు, డయాబెటిస్‌కు కారణం అవుతుందని స్పష్టం చేస్తున్నాయి. అద్దెకు భర్తలు.. ఆ దేశంలో వింత పోకడలు.. అసలు కారణమిదే..! సాధారణంగా ప్రతి ఒక్కరికీ 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. కానీ అంతకంటే ఎక్కువగా.. ప్రతిరోజూ 9 గంటలకు మించి పడుకోవడం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతందని అధ్యయనాలను విశ్లేషించిన వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే.. అతి నిద్ర శరీరంలోని వివిధ ప్రక్రియలను మందగించేలా చేస్తుంది. ముఖ్యంగా హృదయం తక్కువ సామర్థ్యంతో పని చేస్తుంది. బ్రెయిన్ యాక్టివిటీస్ నెమ్మదిస్తాయి. మెటబాలిక్ వ్యర్థాలు సక్రమంగా తొలగించబడకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయి. అంతేకాకుండా అధిక నిద్ర డయాబెటిస్, గుండె జబ్బులు , ఒబేసిటీ, డిప్రెషన్, తలనొప్పి, ఎర్లీ డెత్ రిస్క్ వంటి ప్రమాదాలను పెంచుతుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఇంట్లో ఉండేకంటే ఉద్యోగానికి వెళితే తగ్గుతున్న ఒత్తిడి.. అధ్యయనంలో వెల్లడి! గుండెపై ప్రభావం అతి నిద్ర.. అంటే 9 గంటలకు మించి నిద్రపోవడం హార్ట్ వీక్‌నెస్ కు దారితీస్తుంది. ఎందుకంటే ఎక్కువసేపు పడుకొని ఉండటంవల్ల రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. హృదయ కండరాలు తక్కువగా పని చేస్తాయి. ఇది దీర్ఘకాలం కొనసాగితే హార్ట్ డిసీజ్, హార్ట్ ఫెయిల్యూర్ రిస్క్ 38%--%50% పెరుగుతుంది. హాయ్.. నేను మీ రోబో టీచర్ సోఫియా.! డయాబెటిస్ రిస్క్ అతి నిద్ర ఇన్సులిన్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది. దీంతో బ్లడ్ షుగర్ నియంత్రణ దెబ్బతింటుంది. టైప్-2 డయాబెటిస్ రిస్క్ 50 వరకు పెరుగుతుంది. బరువు అదుపు తప్పుతుంది. అంటే ఊబకాయం సమస్యకు దారితీస్తుంది. అంతేకాకుండా అతినిద్ర వల్ల శరీరం ఒత్తిడికి కారణమైన కార్టిసాల్ హార్మోన్‌ను ఎక్కువగా విడుదల చేస్తుంది. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడంతో2030 ఒబేసిటీ రిస్క్ పెరుగుతుంది. మెదడు మందగిస్తుంది ఎక్కువసేపు నిద్రలోనే ఉండటంవల్ల మెదడులో మెటబాలిక్ వ్యర్థాలు సరిగ్గా క్లియర్ కావు. దీంతో పనితీరు మందగిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గుతుంది, అల్జీమర్స్ %ఽ% డిమెన్షియా, యాంగ్జైటీ, డిప్రెషన్ రిస్క్ పెరుగుతాయి. స్లీప్-వేకప్ సైకిల్ దెబ్బతినడం వల్ల సెరటోనిన్, డోపమైన్ హార్మోన్లు అసమతుల్యం అవుతాయి. ఈ పరిస్థితి డిప్రెషన్ రిస్క్‌ను 2 రెట్లు అధికంగా పెంచుతుంది. రోగనిరోధక శక్తి తగ్గుతుంది ఎక్కువ సేపు నిద్రలో ఉండటం కారణంగా ఇన్‌ఫ్లమేషన్ మార్కర్స్ పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి బలహీన పడుతుంది. దీంతో దీర్ఘకాలిక వాపు, ఇనొక్షన్లు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు సులభంగా దానిచేస్తాయి. తలనొప్పి %ఽ% మైగ్రేన్ ఎక్కువసేపు ఒకే స్థానంలో పడుకోవడం వల్ల సెరిబ్రల్ బ్లడ్ ఫ్లో అసమతుల్యతకు దారితీస్తుంది. ఇది తలనొప్పి, మైగ్రేన్, టెన్షన్ హెడేక్స్, వర్టిగో వంటి సమస్యలకు దారితీయవచ్చు. అనేక మెటా-అనాలిసిస్ (1.5 మిలియన్ మంది డేటా) ప్రకారం.. 9 గంటలకంటే ఎక్కువసేపు నిద్రపోయే అలవాటు మొత్తం డెత్ రిస్క్‌ను 30%--%45% పెంచుతుంది. హార్మోన్ల అసమతుల్యత అతి నిద్రవల్ల ఆకలి తగ్గించే హార్మోన్ అయిన లెప్టిన్ తగ్గుతుంది. దీంతో ఆకలిని పెంచే గ్రెలిన్ హార్మోన్ పెరుగుతుంది. దీంతో ఎక్కువ తినాలనిపిస్తుంది. క్రమంగా ఇది అధిక బరువుకు దారితీస్తుంది. అంతేకాకుండా ఎక్కువసేపు కదలకుండా ఉండటంవల్ల కండరాలు %ఽ% ఎముకలు బలహీనపడతాయి. కాబట్టి 7--8 గంటల నిద్రే శ్రేయస్కరం. అది 9 గంటలు దాటితే శరీరం "స్లో మోడ్"లోకి వెళ్లి పైన పేర్కొన్న సమస్యలన్నీ దాడిచేస్తాయి.

## ఇంట్లో ఉండేకంటే ఉద్యోగానికి వెళితే తగ్గుతున్న ఒత్తిడి.. అధ్యయనంలో వెల్లడి!



సాధారణంగానే ఇంట్లో ఉండేవారికంటే ఉద్యోగాలు చేసేవారు అధిక ఒత్తిడికి గురవుతుంటారని అందరూ అనుకుంటారు. కానీ జర్నల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోసియేషన్ నెట్‌వర్క్ ఓపెన్‌లో పబ్లిషైన ఒక అధ్యయనం మాత్రం అందుకు భిన్నమైన ఫలితాలను వెల్లడించింది. జాబ్స్‌కు వెళ్లేవారికంటే, ఇంట్లో ఉండేవారే ఎక్కువ స్ట్రెస్ అనుభవిస్తుంటారని పేర్కొన్నది. ముఖ్యంగా ఇంటి పనులు, పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతలు చూసుకోవడం, తమ వృత్తి పరమైన బాధ్యతలకంటే చాలా కష్టమని పలువురు అభిప్రాయపడినట్లు అధ్యయనం స్పష్టం చేసింది. చిన్న పిల్లలున్న తల్లిదండ్రులపై ఈ ప్రభావం మరింత అధికంగా ఉంటుందని తెలిపింది. అధ్యయనం ప్రకారం.. ఇంట్లో ఉండేవారే కాదు, ఇంటి నుంచి పనిచేసే వారిలో కూడా ఒత్తిడి ఎక్కువ. ముఖ్యంగా చిన్న పిల్లలు కలిగి ఉన్న తల్లిదండ్రుల్లో 40 శాతం మంది పిల్లల పెంపకంతో ముడిపడిన అధిక ఒత్తిడిని అనుభవిస్తున్నారు. అదే బయట ఉద్యోగం చేసే వారు కేవలం 27 శాతం ఒత్తిడిని మాత్రమే ఎదుర్కొంటున్నారు. ఇక పూర్తిగా ఇంట్లోనే ఉండి కేవలం పిల్లల్ని చూసుకునే తల్లులు కూడా, ఉద్యోగం చేసే తల్లుల కంటే ఎక్కువ మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని పరిశోధనలు తేల్చాయి. ఈ ఒత్తిడి కేవలం శారీరక శ్రమతో ముడిపడి ఉండటం లేదు. పిల్లల భావోద్వేగ అవసరాలు, నిరంతరం శ్రద్ధ అవసరమైన పనులు, ఇంట్లో ఉండేవారికి శ్రమకు తగిన గుర్తింపు లభించకపోవడం, సమాజం నుంచి ఆశించిన గౌరవం లభించకపోవడం వంటి అంశాలు కూడా దీనికి కారణం అవుతున్నాయని అధ్యయనం స్పష్టం చేసింది. మొత్తానికి పిల్లల సంరక్షణ, ఇంటి బాధ్యతలు అనేవి హెవీ మెంటల్ అండ్ ఎమోషనల్ బర్డన్‌తో కూడినవి కావడం ఒత్తిడికి దారితీస్తున్నాయి. అయితే సమాజం కూడా ఈ కృషిని సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, ఇంట్లో ఉండే వారిని తరచుగా తక్కువ అంచనా వేయడం మరింత అధిక ఒత్తిడికి కారణం అవుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఒత్తిడి నుంచి రిలీఫ్ కోసం .. ఇంట్లో పిల్లలతో ఉండే తల్లిదండ్రులు, ముఖ్యంగా తల్లులు ఒత్తిడి తగ్గించుకోవడానికి రోజుకు 10-15 నిమిషాలు మెడిటేషన్ లేదా డీప్ బ్రీతింగ్ (4-7-8 టెక్నిక్) ఫాలో అవడం బెటర్ అంటున్నారు నిపుణులు. పిల్లలు నిద్రపోయినప్పుడు లేదా ఉదయం త్వరగా లేచినప్పుడు ఇలా చేయవచ్చు. లిరోజులో కనీసం 20-30 నిమిషాలు నడక, యోగా వంటివి చేయవచ్చు. పిల్లలు కాస్త పెద్దవారైతే వారిని కూడా వాకింగ్‌కు తీసుకెళ్లవచ్చు. వారితో కలిసి గ్రౌండ్‌లో వివిధ ఆటలు ఆడటంవల్ల కూడా స్ట్రెస్ రిలీఫ్ అవుతారు. ఇంట్లో పనులు చేసుకుంటూ పిల్లలను చూసుకోవడం చాలా ఒత్తిడితో కూడిన పని కాబట్టి ముందుగా ప్లాన్ చేసుకోండి. అన్ని పనులు ఒకేసారి చేయాలనుకోవడం ఆందోళనకు కారణం అవుతుంది. కాబట్టి పనులను చిన్న చిన్న భాగాలుగా విడగొట్టండి. మీరు ఏ పనిచేస్తున్నా 25 నిమిషాలు పని తర్వాత 5 నిమిషాలు విరామం తప్పక తీసుకోండి. పిల్లలు నిద్రపోయిన తర్వాత వీలైతే పుస్తకం చదవడం, సీరిస్ చూడటం, హాట్ షవర్ చేయడం, ఇంకా ఏదైనా హాబీని అనుసరించడం కూడా ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రోజులో 2-3 సార్లు కూడా 2 నిమిషాల "మైండ్‌ఫుల్ బ్రేక్" తీసుకోవచ్చు. కళ్లు మూసుకొని శ్వాస మీద దృష్టి పెట్టడం, ఇష్టమైన వ్యక్తులను, దృశ్యాలను, ప్రదేశాలను ఊహించుకోవడం కూడా ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇంట్లోనే చిన్న "రిలాక్స్ కార్నర్" ఏర్పాటు చేసుకోవచ్చు. కుషన్స్, మ్యూజిక్, అరోమా క్యాండిల్స్ లేదా ఎసెన్షియల్ ఆయిల్ డిఫ్యూజర్ వంటివి. ముఖ్యంగా స్క్రీన్ టైమ్ తగ్గించి మనసును ఆహ్లాద పరిచే పనులను చేయడం, ప్రకృతిని

## గుండె ఆరోగ్యం కోసం ఎన్ని నిమిషాలు నడవాలి..?



మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లేకపోవడం కారణంగా ఈ రోజుల్లో చిన్న వయసులోనే గుండె జబ్బులు చుట్టుముడుతున్నాయి. అయితే, అత్యంత సులభమైన, ఎలాంటి ఖర్చు లేని 'నడక' అనే వ్యాయామంతో గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గుండె సమస్యలు ఉన్నవారు కూడా నడకను కొనసాగించడం మంచిదని, ఇది గుండెపై భారం పెంచకుండా, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. హృదయానికి నడక ఎలా మేలు చేస్తుంది?ప్రతిరోజూ కేవలం 30 నిమిషాల పాటు చురుకైన నడకను అలవాటు చేసుకుంటే మీ గుండె పనితీరుపై అదుతేమైన ప్రభావం చూపుతుంది. ఇది కూడా చదవండి.. ఫ్యాటీ లివర్ ఏ ఏ అవయవాలపై ప్రభావం చూపుతుంది..? ఇది కూడా చదవండి.. టీ లో ఎన్నిరకాల వెరైటీలున్నాయో తెలుసా..? ఇది కూడా చదవండి..ఆరోగ్యప్రయోజనాలు పొందాలంటే సలాడ్ ను ఏ టైమ్ లో తినాలి..?వాకింగ్ చేయడం వల్ల గుండె కండరాలు బలంగా మారతాయి. దీనితో రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యం మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా నడవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణ.. నడక మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచి, చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తప్రసరణ మెరుగుదల..రక్తప్రసరణ సరిగా జరిగి, గుండెకు ఆక్సిజన్ సరఫరా మెరుగ్గా ఉంటుంది. గుండెపోటు, స్ట్రోక్ ముప్పు తగ్గింపు.. రోజూ చురుకుగా నడిచే వారిలో గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం 30 శాతం వరకు తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. బరువు, చక్కెర నియంత్రణ.. నడక బరువు తగ్గడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి బాగా సహాయపడుతుంది.గుండె కోసం రోజుకు ఎన్ని అడుగులు నడవాలి? రోజువారీ నడక విషయంలో చాలా మందికి సందేహాలు ఉన్నాయి. గతంలో 10,000 అడుగులు నడవాలని చెప్పేవారు. అయితే, ప్రస్తుత పరిశోధనల ప్రకారం, మీ వయస్సు, ఫిట్‌నెస్ స్థాయిని బట్టి ఈ సంఖ్యలో మార్పులు ఉన్నాయి. వయస్సుసిఫార్సు చేసిన అడుగులు కనీసం సుమారు దూరం.. యువకులు (18-40)12,000 అడుగులుసుమారు 8 కిలోమీటర్లు, మధ్య వయస్సు (40o)11,000 అడుగులు 7-8 కిలోమీటర్లు, వృద్ధులు (60o)6,000 - 9,000 అడుగులు, సుమారు 4.8 - 7.2 కిలోమీటర్లు. రోజుకు కనీసం 8 వేల అడుగులు నడిస్తే దీర్ఘాయుష్షు లభిస్తుందని స్పెయిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ గ్రనాడా పరిశోధకులు చెబుతున్నారు. నడకను మీ దినచర్యలో భాగం చేసుకోవడానికి నిపుణుల చిన్న చిట్కాలు.. మొదటి రోజే 10,000 అడుగులు నడవడానికి ప్రయత్నించకుండా, మొదట్లో 2,500 నుంచి 3,000 అడుగులతో ప్రారంభించి, నెమ్మదిగా పెంచండి. భోజనం తర్వాత నడక.. ప్రతి భోజనం తర్వాత 10 నిమిషాలు నడిచినా రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఒత్తిడి తగ్గుతుంది.. నడక మెదడులో ఎండార్ఫిన్లను విడుదల చేసి, మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. నీరు, ఆహారం ముఖ్యం.. నడకతో పాటు క్రమం తప్పకుండా నీరు తాగడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం కూడా గుండెకు చాలా అవసరం.ఇది కూడా చదవండి..కిడ్నీలు పనిచేయడం లేదని ఎలా తెలుసుకోవాలి..? ఇది కూడా చదవండి.. క్షయవ్యాధి ఏయే అవయవాలపై ప్రభావం చూపుతుంది..?ఇది కూడా చదవండి..మంచి కొలెస్ట్రాల్ ను పెంచే దానిమ్మ.. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర?యాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

## కుర్చీలోనే యోగా! - పది నిమిషాలు చాలంటున్న నిపుణులు!

- కుర్చీ యోగాతో అనేక ప్రయోజనాలు - తక్షణ ఉత్తేజంతోపాటు దీర్ఘకాలిక సమస్యలకూ చెక్!

గంటల కొద్దీ కుర్చీలోనే కూర్చోవడం, కాస్తంత కూడా శారీరక శ్రమ చేయకపోవడం వంటి అలవాట్లు దీర్ఘకాలం కొనసాగితే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వాళ్లు కనీసం కూర్చున్న కుర్చీలోనే కొన్ని ఆసనాలు వేయాలని సూచిస్తున్నారు. ఇవి తక్షణ ఉత్తేజంతోపాటు, పలురకాల దీర్ఘకాలిక సమస్యలకూ అడ్డుకట్ట వేస్తాయని చెబుతున్నారు. ఇందుకోసం పది రకాల ఆసనాలను సూచిస్తున్న నిపుణులు.. ఒక్కోదానికి ఒక్కో నిమిషం కేటాయించినా చాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు చూద్దాం! క్యాట్?- కౌ : రెండు చేతులూ మోకాళ్లపై పెట్టి నడుము సమాంతరంగా ఉంచి తలని కొంచెం వంచాలి. శ్వాస తీసుకొనేటప్పుడు నడుము భాగం ముందుకు (ఆవు ఉన్నట్లుగా) వదిలేటప్పుడు వెనక్కి అనాలి(పిల్లిలా) ప్రయోజనం : నడుము నొప్పి రాకుండా ఇది సహాయపడుతుంది. ఉన్నవారికి తగ్గిస్తుంది. ఊర్ధ్వ హస్తాసనం : రెండు చేతులు పైకి పెట్టి వెనక్కి వంచాలి.ప్రయోజనం : మెడనొప్పి నివారణకు పాద హస్తాసనం : రెండు చేతులతో రెండు పాదాలను పట్టుకోవాలి. ప్రయోజనం : పొట్ట తగ్గడానికి, తిన్నది అరుగుదలకు ఉపయోగకరం. డయాలసిస్ చేయించుకుంటున్నారా? - ఏవి తినాలో? ఏవి తినకూడదో తెలుసా! పార్శ్వ కోణాసనం : ఎడమ కాలుమీద ఎడమ చేతిని పెట్టాలి. కుడి చేయిని పైకి పెట్టి ముందుకు వంగి కుడి కాలిను పక్కకి చాపాలి. పయోజనం : పొట్ట పక్క భాగంలో వచ్చే నొప్పులు తగ్గిస్తుంది. వెన్నునొప్పి, మెడనొప్పులను నివారిస్తుంది. నడుము చుట్టూ ఉన్న కొవ్వును సైతం కరిగిస్తుంది. రాజకపోతాసనం : ఎడమ మోకాలిపై కుడి కాలు వేసుకొని కొంచెం ముందుకు వంగాలి. రెండు చేతులూ ముందుకు చాపి కుర్చోవాలి.



# ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు?

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో 'ఆదర్శ కుటుంబం 47) సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. టైటిల్, పోస్టర్ తోనే పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసిన ఈ సినిమా విషయంలో ఒక ఆసక్తికరమైన చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జరుగుతోంది. సాధారణంగా త్రివిక్రమ్ సినిమా అంటే టైటిల్ అనౌన్స్ మెంట్ తో పాటే మ్యూజిక్ డైరెక్టర్ పేరు కూడా బయటకు వచ్చేస్తుంది. కానీ ఈసారి పోస్టర్ లో టెక్నీషియన్స్ లిస్ట్ చూస్తే సంగీత దర్శకుడి పేరు కనిపించకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా నిజానికి సినిమా లాంచ్ సందర్భంగా స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ట్విట్టర్ లో ఈ ప్రాజెక్ట్ గురించి చాలా ఎమోషనల్ గా పోస్ట్ చేశారు. "ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాంబో ఇది" అంటూ విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమాకు తమనే మ్యూజిక్ ఇస్తున్నారని చాలామంది ఫిక్స్ అయ్యారు. కానీ అధికారిక పోస్టర్ లో ఆయన పేరు లేకపోవడంతో, ఆయన కేవలం ఒక అభిమానిగా లేదా శ్రేయోభిలాషిగా విష్ చేశారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. త్రివిక్రమ్ కి అలాగే హారికా హాసిని బ్యానర్ కి తమన్ ఆస్థాన సంగీత విద్వాంసుడి లాంటి వారు. 'అల వైకుంఠపురములో' నుంచి మొన్నటి 'గుంటూరు కారం' వరకు అతనే కంటిన్యూ అవుతున్నాడు. మరోవైపు 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా తీస్తున్న 'స్పిరిట్' సినిమాకు కూడా ఆయనే పనిచేస్తున్నారు. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో హర్షవర్ధన్ కు మంచి పేరుంది. ఈ 'ఆదర్శ కుటుంబం' టైటిల్ కింద 47' అనే పవర్ ఫుల్ ట్యాగ్ ఉంది కాబట్టి, ఆ ఇంటెన్సిటీకి తగ్గట్టుగా హర్షవర్ధన్ అయితే న్యాయం చేస్తారని త్రివిక్రమ్ భావించి ఉండవచ్చు. కానీ దీనిపై క్లారిటీ ఇవ్వకపోవడం వెనుక పెద్ద ప్లానే ఉండి ఉంటుంది. సినిమా రిలీజ్ ను 2026 సమ్మర్ కు ప్లాన్ చేశారు. అంటే చేతిలో గట్టిగా నాలుగు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ మూడు నెలల్లో షూటింగ్ పూర్తి చేసినా, పోస్ట్ ప్రొడక్షన్, మ్యూజిక్ సిట్టింగ్స్ కు కనీసం నెల రోజులు పడుతుంది. 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్! ఈ పాటికే మ్యూజిక్ డైరెక్టర్ ను ఫైనల్ చేయకపోతే పనులు ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. బహుశా మ్యూజిక్ డైరెక్టర్ ను ఫైనల్ చేసి ఉంటారు కానీ, సరైన సమయంలో సర్ ప్రైజ్ ఇవ్వాలని దాచిపెట్టి ఉండొచ్చు. ఇంతకుముందు త్రివిక్రమ్ 'గుంటూరు కారం' విషయంలో మ్యూజిక్ డైరెక్టర్ మార్పులపై జరిగిన రచ్చ మనకు తెలిసిందే. బహుశా ఆ అనుభవంతో ఈసారి తొందరపడి పేరు ప్రకటించకూడదని నిర్ణయించుకున్నారేమో. లేదా అనిరుధ్ లాంటి స్టార్ ను రంగంలోకి దింపే ఆలోచనలో ఉన్నారా అనేది కూడా తెలియాల్సి ఉంది. త్రివిక్రమ్ సినిమాలకు మ్యూజిక్ ఎంత పెద్ద ప్లస్ అయ్యిందో తెలిసిందే. కాబట్టి ఈసారి ఆ మ్యాజిక్ రిపీట్ చేసే బాధ్యత ఎవరికి అప్పగిస్తారో చూడాలి.

# రోషన్ 'మోగ్లీ'.. సెన్సార్ అలా ఇచ్చిందేంటి?

**ఈ మేరకు ఇప్పటికే సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ తో ప్రకటించిన మేకర్స్.. తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది.**



ప్రముఖ యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాల లీడ్ రోల్ లో రెండో సినిమాగా మోగ్లీ రూపొందిన విషయం తెలిసిందే. కలర్ ఫోటో మూవీతో నేషనల్ అవార్డు అందుకుని అందరి దృష్టిని ఆకర్షించిన సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. విభిన్న అంశంతో రూపొందిన మోగ్లీ మూవీ డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం మేకర్స్ అనౌన్స్ చేశారు. అంతకుముందే ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. టీజర్, ట్రైలర్ సహా పలు ప్రమోషనల్ కంటెంట్ ను విడుదల చేసి ఆడియన్స్ లో మోగ్లీ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశారని చెప్పాలి. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? అయితే డిసెంబర్ 12న బాలయ్య అఖండ 2: తాండవం మూవీ.. ప్రేక్షకుల ముందుకు రాబోతుండడంతో మోగ్లీ వాయిదా పడింది. డిసెంబర్ 13వ తేదీన థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ మేరకు ఇప్పటికే సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ తో ప్రకటించిన మేకర్స్.. తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మేకర్స్ అనౌన్స్ చేయకపోయినా.. సోషల్ మీడియాలో సెన్సార్ సర్టిఫికెట్ వైరల్ గా మారింది. 160 నిమిషాల రన్ టైమ్ తో మోగ్లీ మూవీ ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు అందులో పొందుపరిచి ఉంది. అంతే కాదు.. మోగ్లీ మూవీ ఫైనల్ కాపీని చూసిన సెన్సార్ బోర్డు అధికారులు.. సినిమాకు ఏ సర్టిఫికెట్ ఇవ్వడం గమనార్హం. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా ఎందుకంటే ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ లో ఎలాంటి సెన్సిటివ్ కంటెంట్ ఎక్కడా కనిపించలేదు. టీజర్, ట్రైలర్ లో కూడా అలా ఏం లేదు. కానీ సెన్సార్ అధికారులు మాత్రం ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. నిజానికి మూవీలో హింస, లైంగిక సన్నివేశాలు, అసభ్యకరమైన భాష వంటి అంశాలు ఉంటే ఏ సర్టిఫికెట్ ఇస్తుంటారు. సినిమాలు టీవీలో ప్రసారం కావడానికి ముందు కొన్ని సీన్స్ ట్రిమ్ చేయాలని చెబుతారు. సినిమాను 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే చూడాలని చెబుతారు. అయితే ఇప్పుడు మోగ్లీకి ఏ సర్టిఫికెట్ రావడం చర్చనీయాంశంగా మారింది. టీజర్, ట్రైలర్ లో సెన్సిటివ్ పాయింట్స్ లేకపోవడంతో అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. కానీ అధికారులు జారీ చేయడంలో సినిమాలో సెన్సిటివ్ పాయింట్స్ ఉండవచ్చేమో. మరి సినిమా రిలీజ్ అయితే కానీ తెలియదు కదా.. వేచి చూడాలి.

# వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి



ఒక్కో సారి చిన్న ఆలోచన మొత్తం అన్ని పరిస్థితుల్ని మార్చేస్తుంది. సినీ ఇండస్ట్రీ కూడా దీనికి అతీతం కాదు. ఓ చిన్న ప్రమోషనల్ ఐడియా తమ సినిమా రూపురేఖల్నే మార్చేసిందని చెప్తున్నారు టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన రవి శంకర్. పుష్ప2 సినిమాకు బీహార్ లో చేసిన ఈవెంట్ వల్ల మూవీకి మంచి క్రేజ్ రావడంతో పాటూ కలెక్షన్లు కూడా బాగా పెరిగాయని ఆయన చెప్పారు. తెలుగు సినిమాలకు నార్త్ లో క్రేజ్ ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? ఈ మధ్య టాలీవుడ్ సినిమాలకు నార్త్ లో మంచి క్రేజ్ ఏర్పడటం వల్ల అక్కడ్నుంచి విపరీతమైన కలెక్షన్లు వస్తున్నాయి. బాహుబలి సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన పుష్ప2 వరకు అన్నీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లు అవగా, ఆ సినిమా కలెక్షన్లలో ఎక్కువ భాగం నార్త్ నుంచి వచ్చినవే. బాహుబలి మూవీ తెలుగు రాష్ట్రాల మార్కెట్ నుంచి రూ.330- రూ.350 కోట్లు కలెక్ట్ చేస్తే నార్త్ ఇండియా, హిందీ, ఓవర్సీస్ నుంచి రూ.1000 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా బీహార్ ఈవెంట్ తో పెరిగిన కలెక్షన్లు పుష్ప2 కూడా నార్త్ లో అలానే మ్యాజిక్ చేసింది. సౌత్ నుంచి దాదాపు రూ.320 కోట్లు వసూలు చేసిన పుష్ప2, నార్త్ ఇండియా, బాలీవుడ్, ఓవర్సీస్ నుంచి రూ.900 కోట్లకు పైగా వసూలు చేసిందని, మరీ ముఖ్యంగా బీహార్ నుంచి ఈ సినిమాకు వచ్చిన కలెక్షన్లు ఎవరూ ఊహించలేదని రవి శంకర్ వెల్లడించారు. దానికి కారణం బీహార్ లో చేసిన భారీ ఈవెంటేనని, ఆ ఈవెంట్ చేయాలనే ఆలోచన చాయ్ బిస్కెట్ టీమ్ నుంచి వచ్చిందని ఆయన చెప్పారు. 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్! ఏదొక రోజు వేల కోట్ల బ్రాండ్ గా మారుతుంది పుష్ప2 ప్రమోషన్స్ కోసం పెద్ద కంపెనీలతో మీటింగ్స్ ఏర్పాటు చేశాక, శరత్, అనురాగ్ నుంచి బీహార్ ఈవెంట్ ఆలోచన వచ్చిందని, ఆ ఈవెంట్ తర్వాతే సినిమాకు హిందీ మార్కెట్ లో హైప్ ఒక్కసారిగా ఊపందుకుందని, ఆ రీజన్ తోనే తమకు హిందీ బాక్సాఫీస్ నుంచి అదనంగా రూ.500 కోట్ల ఆదాయం వచ్చిందని, మైత్రీ మరియు చాయ్ బిస్కెట్ కలిసి స్టార్ట్ అయ్యాయని, అప్పటినుంచి తాము చాయ్ బిస్కెట్ తో కలిసే వర్క్ చేస్తున్నామని, ఇప్పుడు చాయ్ షాట్స్ తో కలిసి వర్క్ చేయడానికి ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని, ఏదొక రోజు చాయ్ షాట్స్ వేల కోట్ల బ్రాండ్ గా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చాయ్ బిస్కెట్ ను ప్రశంసిస్తూ రవి శంకర్ చేసిన ఆ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# బేబమ్మ డ్యాన్స్.. ఇది ఎవరు గుర్తించలేదే..!

**కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు.**

ఉప్పెన సినిమాతో తెలుగులో సూపర్ హిట్ అందుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి తెలుగులో వరుస ఫ్లాపులు ఫేస్ చేస్తుండగా కోలీవుడ్ లో మాత్రం అమ్మడికి మంచి అవకాశాలు వస్తున్నాయి. కోలీవుడ్ స్టార్ కార్తితో వా వాతియార్ సినిమా చేసింది కృతి శెట్టి. ఈ సినిమాను తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్ తో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా ఈవెంట్ లో కార్తి కృతి శెట్టిపై చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? కృతి శెట్టిలోని ఆ టాలెంట్.. కార్తి మాత్రం కృతి శెట్టిలోని ఆ టాలెంట్ గుర్తించాడు. ఈవెంట్ లో మాట్లాడుతూ కృతి శెట్టి డ్యాన్స్ బాగా చేస్తుందని. తనతో మాత్రం సెకండ్ మీటర్ లో చేయి మిగతా 3, 4 ఇంటి దగ్గర పెట్టిరా అని చెప్పానని సరదాగా మాట్లాడారు కార్తి. కృతి శెట్టి యాక్టింగ్ గురించి అందరు చెప్పారు కానీ ఆమె డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ఇలా చెప్పలేదు. అందరు అమ్మడి రోల్స్ మీద రొటీన్ అంటూ కామెంట్ చేయడమే కానీ ఆమెలోని ఈ డ్యాన్స్ టాలెంట్ ని ఎంకరేజ్ చేయట్లేదు. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా కనీసం కృతి శెట్టి డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ప్రస్తావించిన సందర్భాలు లేవు. కానీ కార్తి స్పెసిఫిక్ గా కృతి శెట్టి డ్యాన్స్ గురించి చెప్పడంతో అందరు కృతిలోని ఈ టాలెంట్ ని మన వాళ్లు ఎందుకు వాడుకోలేదని అంటున్నారు. కృతి శెట్టి కోలీవుడ్ ప్రయత్నాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి. వా వాతియార్ తో పాటు రవి మోహన్ తో జినీ, ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె చేస్తుంది కృతి శెట్టి. డ్యాన్స్ ప్రధానంగా కృతికి అవకాశాలు.. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి అన్నగారు వస్తారు సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది కృతి శెట్టి. మరి కార్తి చెప్పినట్టుగా ఆమె డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ బాగుంటే మాత్రం తెలుగులో డ్యాన్స్ ప్రధానంగా అయినా కృతికి అవకాశాలు ఇస్తారేమో చూడాలి. కృతి శెట్టి కూడా తెలుగులో మళ్లీ బిజీ అవ్వాలని తెగ ప్రయత్నాలు చేస్తుంది. ఉప్పెన సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న కృతి శెట్టి ఆ తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఐతే ఆ టైంలో అన్ని వర్క్ అవుట్ అవుతాయనే ఉద్దేశ్యంతోనే కృతి శెట్టి ఆ సినిమాలు చేసింది. ఐతే బ్యాడ్ లక్ వల్ల సినిమాలన్నీ వరుసగా నిరాశ పరుస్తూ వచ్చాయి. ఐతే కోలీవుడ్ లో మాత్రం ఈసారి పకడ్బందీ ప్లానింగ్ తో వెళ్తుంది కృతి శెట్టి. కార్తి సినిమా హిట్ పడితే అక్కడ బోణీ తెరిచినట్టే. ఇక ప్రదీప్ లాంటి యూత్ హీరోతో నటించడం తో తమిళ్ లో ఆమెకు మరిన్ని ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు.

# 45 భాషల్లో రామాయణ.. నెవ్వర్ బిఫోర్ ఏమో!

పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా బాలీవుడ్ లో భారీ రేంజ్ లో రామాయణ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. ప్రొడ్యూసర్ నమిత్ మల్హోత్రా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఆ సినిమా మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదలవ్వనున్నాయి. సినిమాలో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ , సీతగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, రావణుడిగా స్టార్ హీరో యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే యాక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో రామాయణ ప్రాజెక్టుపై భారీ అంచనాలు ఉండగా.. రీసెంట్ గా మేకర్స్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి వాటిని ఆకాశాన్ని తాకేలా పెంచారు. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? విజువల్ వండర్ గా సినిమా ఉండనుందని చెప్పకనే చెప్పిన గ్లింప్స్.. సోషల్ మీడియాలో ఇప్పటికే ట్రెండింగ్ లో ఉంది. అంతలా అందరినీ ఆకట్టుకుంది. అయితే రామాయణ మేకర్స్ గ్లింప్స్ అరబిక్ వెర్షన్ ను ఇటీవల రిలీజ్ చేశారు. దీంతో సినిమాను అరబిక్ భాషలో కూడా విడుదల చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారని అందరినీ ఫుల్ క్లారిటీ వచ్చేసింది.



అయితే గ్లింప్స్ అరబిక్ వెర్షన్ ను విడుదల చేయడం ద్వారా సినిమా గ్లోబల్ ప్రమోషనల్ క్యాంపెయిన్ ను మేకర్స్ ప్రారంభించినట్లు అయింది. ఎందుకంటే ఓవరాల్ గా రామాయణ ప్రపంచవ్యాప్తంగా 45-50 భాషల్లో విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇలా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎప్పుడూ జరిగినట్లు లేదు. అన్ని భాషలంటే నెవ్వర్ బిఫోర్ ఏమో. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా నిజానికి.. అరబ్ దేశాల్లో రామాయణం ఆధారంగా నిర్మించిన మూవీ ఇప్పటివరకు ఏం లేదు. కానీ రామాయణ, మహాభారతాలను అరబిక్ భాషలోకి అనువదించే ప్రయత్నాలు జరిగాయి. ప్రముఖ లెబనీస్ కవి వాడి-అల్-బుస్తానీ 2013లో రామాయణాన్ని అరబిక్ లోకి అనువదించారు. కువైట్‌కు చెందిన అబ్దుల్లా అల్ బరూన్ కూడా ఇతిహాసాలను అరబిక్ లో అనువదించారు. ఇప్పుడు రామాయణ మూవీ అరబిక్ లో కూడా రానుంది. సినిమాలోని కొన్ని పాత్రల పేర్లు స్థానిక సంస్కృతికి అనుగుణంగా మార్చుతారని కూడా ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా రామాయణ మేకర్స్.. భారీ ప్లాన్ తో ముందుకు వెళ్తున్నారు. తమదైన శైలిలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరి బాలీవుడ్ రామాయణకు అరబ్ దేశాల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో వేచి చూడాలి.

# 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్!



సాధారణంగా ప్రతి మహిళలో కూడా 30 ఏళ్లు వచ్చాయి అంటే శరీరంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే అటు ఆహారం విషయంలో ఇటు మానసికంగా ఎంతో దృఢంగా ఉండాలని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. ఇకపోతే మరికొంతమంది 50 ఏళ్ల వయసుకి చేరువలో కూడా ఎవరు ఊహించని స్టంట్స్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. అలాంటి వారిలో ప్రముఖ నటి ప్రగతి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 50 ఏళ్ల వయసుకి అత్యంత చేరువలో ఉన్న ఈమె ఒకవైపు నటిగా రాణిస్తూనే.. మరొకవైపు పవర్ లిఫ్టింగ్ లో భారతదేశానికి సిల్వర్ మెడల్స్ సాధించి అందరిని ఆశ్చర్యపరిచింది. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? ఇకపోతే తాజాగా జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2025 లో కూడా పాల్గొని డెడ్ లిఫ్ట్ విభాగంలో గోల్డ్ మెడల్, స్క్వాట్, బెంచ్ ప్రెస్ రెండు విభాగాల్లో సిల్వర్ మెడల్ అందుకుంది. ఓవరాల్ గా సిల్వర్ మెడల్ గెలుచుకున్నట్టు ప్రగతి చెప్పుకొచ్చింది. అలా నాలుగు మెడల్స్ సాధించి భారతదేశానికి గొప్ప పేరు తీసుకువచ్చింది. ఈ విజయం తర్వాత ఇండియాకి తిరిగి రావడంతో అభిమానులు , కుటుంబ సభ్యులు ఈమెకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా ఈ పోటీలకు వెళ్లకు ముందు కొన్ని రోజులుగా జిమ్ లో ఆమె కష్టపడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో ఒక వీడియో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించింది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను - ప్రియాంక చోప్రా ముఖ్యంగా పవర్ లిఫ్టింగ్ తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్న ప్రగతి ఇప్పుడు జంపింగ్ చేసి తన స్టామినా ఏంటో నిరూపించింది. జిమ్ లో ఎక్సర్సైజ్ లో భాగంగా ఒక పెద్ద ఉడెన్ బాక్స్ పైకి ఎటువంటి సహాయం లేకుండా జంప్ చేసి తన ఫిట్నెస్ ఎలా ఉందో చెప్పకనే చెప్పేసింది. మొత్తానికైతే ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడం అంటూ కామెంట్ చేస్తున్నారు. మరి కొంతమంది సాహసాలు చేయడానికి వయసుతో సంబంధం లేదు అని కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి అయితే ప్రగతి టాలెంట్ కి అభిమానులు, నెటిజన్లు, సెలబ్రిటీలు ఇలా ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి ప్రగతి విషయానికి వస్తే ఒకప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఈమె.. కరోనా వచ్చిన తర్వాత ఖాళీగా ఉండలేక సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ వైరల్ అయింది. పబ్లిక్ లో కూడా తీన్మార్ స్టెప్పులతో విపరీతంగా పాపులారిటీ అందుకున్న ఈమె .. ఇప్పుడు ఏకంగా పవర్ లిఫ్టింగ్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మెడల్స్ సాధిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. ఏది ఏమైనా ఒకవైపు నటిగా మరొకవైపు ఇలా తన క్రేజ్ పెంపొందించుకుంటోంది ప్రగతి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710